# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 3 సంచిక - 05 కృష్ణా/విజయవాడ మే - 2022 పేజీలు - 36 రూ.15.00



## సిపిఎస్ రద్దు చేయాలి
## పోరుగర్జన బైక్ ర్యాలీ



నూతన విద్యామంత్రికి యుటియఫ్ అభినందనలు



యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో మే డే



సమస్యలపై పాఠశాల విద్యా కమీషనర్‌కు పిడిఎఫ్ ప్రాతినిధ్యం




యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో దాచూరి రామిరెడ్డి వర్ధంతి

## సమావేశాలు




రాష్ట్ర కార్యవర్గం




గుంటూరు




కడప





పశ్చిమగోదావరి




వి.శ్రీనివాసరావు (సిపిఎం)

## సిఎంఓ ముట్టడికి సంఘీభావం



రామకృష్ణ (సిపిఐ)



జె.హృదయరాజు (ఏపిటిఎఫ్ 1938)

# ఐక్యఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

## సంపాదక వర్గం

**పి.బాబురెడ్డి**
సంపాదకులు

సంపాదకవర్గ సభ్యులు
**కె.ఎస్.ఎస్.ప్రసాద్**
**నక్కా వెంకటేశ్వర్లు**


ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - 4 |
| దార్శనికుడు మన దాచూరి రామిరెడ్డి | - 05 |
| సిపిఎస్ రద్దుకై పోరుగర్జన - ఛలో సిఎంఓ | - 07 |
| మన బడి | - 09 |
| 11వ పిఆర్‌సిలో ఆటోమేటిక్ అడ్వాన్స్.... | - 11 |
| వేసవిలో ఏమి చేయాలి | - 13 |
| ఎస్‌టిఎఫ్ఐ 8వ జాతీయ మహాసభలు | - 14 |
| ప్రశ్నోత్తరాలు | - 15 |
| శ్రీలంక ఆర్థిక సంక్షోభం మూల కారణం | - 16 |
| దాచూరి రామిరెడ్డి గారి వర్ధంతి సభలు | - 18 |
| మే డే ఉత్సవాలు | - 19 |
| ఉద్యమ వార్తలు | - 21 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 24 |



| | | | |
|---|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ | 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ | 650-00 |
| 2 సం॥ చందా | : | ₹ | 275-00 |
| సం॥ చందా | : | ₹ | 150-00 |
| విడిప్రతి | : | ₹ | 15-00 |

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641



**ఐక్యఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com


# జిపిఎస్ కాదు ఓపిఎస్ కావాలి

కాంట్రిబ్యూటరీ పెన్షన్ (సిపిఎస్)ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరిం చాలని ఉద్యమించిన ఉపాధ్యాయులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం అనైతిక చర్య; అప్రజాస్వామిక విధానం.

అధికారంలోకి వచ్చిన వారంలోగా సిపిఎస్ రద్దు చేస్తామని పాదయాత్రలో, ఎన్నికల ప్రచారంలో, ఎన్నికల మానిఫెస్టోలోనూ చెప్పారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టు కోవాలని కోరుతూ పోరుగర్జన పేరుతో యుటియఫ్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు బైక్ ర్యాలీ నిర్వహించి 25వ తేదీన "ఛలో సిఎం కార్యాలయం" కార్యక్రమం చేపట్టగా సమస్యపై స్పందించని ప్రభుత్వం వేలాదిమంది పోలీసులను రంగంలోకి దింపి ఛలో సిఎంఓ కార్యాలయం కార్యక్రమాన్ని భగ్నం చేయడానికి పూనుకొంది. వేలాది యుటియఫ్ నాయకులను, కార్యకర్తలను, ఉపా ధ్యాయులను గృహ నిర్బంధం చేయడం, అరెస్టులు చేయడం, బైండోవర్ కేసులు పెట్టడం చేసారు. విజయవాడ నగరంలోకి వచ్చే రహదార్లు బారికేడ్లతో, ఇనుప ముళ్ళ కంచెలతో దిగ్బంధనం చేసారు. బస్టాండులో, రైల్వే స్టేషన్‌లో వద్ద పోలీస్ పికెటలు పెట్టి, ఆటోలు, బస్సులు వేటిని వదలకుండా ప్రతి ఒక్కరినీ తనిఖీ చేసారు. ఇన్ని నిర్బంధాలను ఎదుర్కొని పట్టుదలతో ఛలో సిఎంఓకు తరలి వచిచన ఉపాధ్యాయులు, కార్యకర్తలకు ఉద్యమ జేజేలు.

మాట తప్పను, మడమ తిప్పను అన్న ముఖ్యమంత్రి మూడేళ్ళలో మూడు కమిటీలు వేయడం తప్ప సిపిఎస్ రద్దుకు ఏలాంటి చర్యలు తీసుకోలేదు. మార్చి 31లోగా ఇస్తామని చెప్పిన రూట్‌మ్యాప్ రూపుదిద్దుకోలేదు. హామీలు ఇవ్వని రాష్ట్రాలు రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలు సిపిఎస్ రద్దుకు నిర్ణయం తీసుకుని పాత పెన్షన్ పునరుద్దరణకు చర్యలు చేపట్టారు. అదే మార్గంలో మరికొన్ని రాష్ట్రాలు ప్రకటనలు చేసాయి.

యుటియఫ్ ఆందోళనతో ప్రభుత్వం ఏప్రిల్ 25వ తేదీన సంఘాలతో సమావేశం పెట్టి సిపిఎస్ స్థానంలో జిపిఎస్‌ను ప్రతిపాదించింది. దినపత్రికల్లో పెద్ద పెద్ద ప్రకటనలు ఇచ్చి ఉద్యోగుల్లో మైండ్ గేమ్ ప్రారంభించింది.

సిపిఎస్‌లో పెన్షన్ ఎంత వస్తుందో తెలియదని, అది చాలా నష్టమని దాని స్థానంలో జిపిఎస్ అయితే ఎంతోకొంత గ్యారెంటీ అని ఇప్పడు చెబుతున్నారు. పిఎఫ్ఆర్‌డిఏ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించిన రోజున సిపిఎస్ నష్టమని వారికి తెలియకుండానే బిల్లుకు అనుకూలంగా ఓటువేశారా? ఉద్యమాలు ఊపందుకున్న తర్వాత సిపిఎస్ నష్టం అని తెలిసిందా? ఇక్కడే పాలకుల ద్వంద్వ వైఖరి స్పష్టం అవుతోంది.

జిపిఎస్ పేరుతో మరోసారి దగా చేయాలని చూస్తున్నట్లుంది. సిపిఎస్‌లో పెన్షన్ 20% వస్తోందని 10 శాతం కాంట్రిబ్యూషన్ ఇస్తే 30% పెన్షన్, 14 శాతం కడితే 40% పెన్షన్ అంటు ప్రచారం మొదలెట్టారు.

సిపిఎస్ ఉద్యోగి రిటైర్ అయితే ఎన్ఎస్‌డిఎల్‌లో ఉన్న సొమ్ములో 60% చెల్లించి మిగిలిన 40% యాన్యుటీలు కొనుగోలు చేసి దీనిపై వచ్చే ఆదాయంతో పెన్షన్ (20%) ఇస్తున్నారు.

ఇకపై సిపిఎస్ ఉద్యోగి రిటైర్ అయితే 40% మాత్రమే చెల్లించి 60% యాన్యుటీలు కొనుగోలు చేసి 30% పెన్షన్ ఇస్తామంటున్నారు. ఇక్కడ ప్రభుత్వం చేసే మేలేంటి? వారు అదనంగా ఇచ్చేది ఏమిటి? జిపిఎస్‌లో 30% పెన్షన్ గురించి తప్ప ఫ్యామిలీ పెన్షన్, గ్రాట్యూటీ, డిఏ పెరుగుదల, పిఆర్‌సిలతో పాటు రివైజ్ అవుతుందా, పిఎఫ్ ఉంటుందా? ఏ విషయం ప్రస్తావనలో లేదు. అంటే మన డబ్బులతోనే యాన్యుటీల్లో పెట్టుబడి పెంచి మనకు 33% పెన్షన్ గ్యారెంటీ అంటున్నారు. ఆహా ఏమి లెక్కలు? ఇదేనా ఉద్యోగుల పట్ల ప్రభుత్వాన్ని ఉన్న చిత్తశుద్ది!!

అందుకే మరోసారి జిపిఎస్ పేరుతో దగా పడవద్దని ఓపిఎస్ మాత్రమే పరిష్కారం అన్ని ముక్త కంఠంతో కోరుతున్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. ఓపిఎస్‌ను పునరుద్దరించాలి. లేదంటే ఆంధ్రాలో మరో ఉద్యమం తప్పదు.... ☯

PRINTED AND PUBLISHED BY **POKKIREDDI BABU REDDY**, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. **EDITOR : T.S.L.N.MALLESWRA RAO.**



# జాతీయం అంతర్జాతీయం

## దోపిడీ, విచ్ఛిన్నకర విధానాలపై పిడికిలెత్తిన కార్మిక వర్గం

ప్రపంచ కార్మిక దినోత్సవమైన మేడేను దేశదేశాల్లో కార్మికవర్గం ఘనంగా జరుపుకుంది. ప్రదర్శనలు, సభలు, సమావేశాలు నిర్వహించారు. నయా ఉదారవాద విధానాల మూలంగా పీకల్లోతు సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంక రాజధాని కొలంబోలో కార్మిక సంఘాలు, వామపక్షాల ఆధ్వర్యాన బ్రహ్మాండమైన ర్యాలీ జరిగింది. వినాశకర నయా ఉదారవాద విధానాలు తీవ్రమవుతున్న కొద్దీ ప్రపంచ ఆర్థిక సంక్షోభం ముదురుతుండడం, తీవ్రమవుతున్న పెట్టుబడి దారీ దోపిడీ, సామ్రాజ్యవాద దురాక్రమణ కార్మికవర్గంపై తీవ్ర ప్రభావం చూపుతుండడంతో వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పిడికిలెత్తింది. క్యూబా విప్లవాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా అమెరికా దశాబ్దాల తరబడి కొనసాగిస్తున్న ఆర్థిక దిగ్బంధనాన్ని వ్యతిరేకిస్తూ రాజధాని హవానాలో భారీ ర్యాలీ జరిగింది. లండన్, బెర్లిన్, సియోల్, ఏథెన్స్, ఇస్తాన్బుల్, ఢాకా తదితర నగరాల్లో కార్మిక సంఘాలు పెద్దయెత్తున మేడే ర్యాలీలు నిర్వహించాయి. భారత్‌లో మితవాద మోడీ ప్రభుత్వ మతతత్వ, కార్పొరేట్ అనుకూల విధానాలపై కార్మికవర్గం కన్నెర్ర చేసింది.

## వికీలీక్స్ అసాంజెను విడుదల చేయాలి.

వికీలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజెను తక్షణమే విడుదల చేయాలనిబ్రెజిల్ జరులిస్టు సంఘాలు డిమాండ్ చేశాయి. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా ఈమేరకు ఒక మానిఫెస్టోను విడుదల చేశాయి. అమెరికా, దానిమిత్రపక్షాల యుద్ధ రహస్యాలను బట్టబయలు చేసినందుకు అసాంజెను అక్రమంగా నిర్బంధించారని ఆ మానిఫెస్టో పేర్కొంది.

## జర్నలిస్టులను ఫ్రంట్‌లైన్ వర్కర్లుగా గుర్తించాలి ; యునెస్కో

జర్నలిస్టులను ఫ్రంట్ లైన్ వర్కర్లుగా గుర్తించి, వారి సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వాలని దక్షిణాసియా ప్రభుత్వాలకు ఐక్యరాజ్యసమితి విద్యా, విజ్ఞాన, సాంస్కృతిక సంస్థ (యునెస్కో) కోరింది. ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం సందర్భంగా యునెస్కో ఈ విజ్ఞప్తి చేసింది. లాక్‌డౌన్ వచ్చినా.. సమాచారాన్ని చేరవేసేందుకు దక్షిణాసియాలోని జర్నలిస్టులు తమ ప్రాణాలు పణంగా పెట్టారని యునెస్కో తన ప్రకటనలో పేర్కొంది.

## ఒక వ్యక్తిని భారతీయ పౌరుడుగా విదేశీ ట్రిబ్యునల్ గుర్తిస్తే ... ఎప్పటికీ భారతీయుడే!

ఒక వ్యక్తిని భారతీయుడిగా విదేశీ ట్రిబ్యునల్ (ఎఫ్‌టి) పరిగణించిన ఆ వ్యక్తి ఎప్పటికీ భారతీయుడేనని గువహటి హైకోర్టు విదేశీ ట్రిబ్యునల్ బెంచ్ పేర్కొంది. భారతీయ పౌరునిగా గుర్తించిన అనంతరం అదే వ్యక్తిని రెండోసారి ట్రిబ్యునల్ ఎదుట హాజరుపరిస్తే విదేశీయునిగా ప్రకటించలేమని జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్, జస్టిస్ నాని త్యాగిలతో కూడిన ధర్మాసనం పేర్కొంది.

## 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి దిశగా భారత్

విద్యుత్ సంక్షోభానికి కారణమైన బొగ్గు కొరతను ఎదుర్కొనేందుకు భారత ప్రభుత్వం సిద్ధమైంది. మూతపడిన గనులను పున: ప్రారంభించడం ద్వారా రెండు మూడేళ్లలో బొగ్గు ఉత్పత్తిని 75–100 మిలియన్ టన్నుల దిశగా పెంచేందుకు యత్నిస్తోందని ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు బొగ్గుశాఖ కార్యదర్శి ఎ.కె.జైన్ మీడియాతో మాట్లాడారు. ప్రపంచంలోనే రెండవ బొగ్గు ఉత్పత్తి దారు, దిగుమతిదారు, వినియోగించే దేశమైన భారత్ ఈ ఏడాది మార్చి నాటికి 777.2 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసిందని అన్నారు. 2024 నాటికి బొగ్గు వార్షిక ఉత్పత్తిని 1 బిలియన్ టన్నులకు పెంచాలని యోచిస్తోందని చెప్పారు. సూచించింది.



ఎస్.పి.మనోహర్ కుమార్
రాష్ట్ర కార్యదర్శి

## అల్లూరి పోస్టల్ కవర్ ఆవిష్కరణ

అల్లూరి సీతారామరాజు రాజవొమ్మంగి పోలీసు స్టేషన్‌పై దాడి చేసి వంద సంవత్సరాలైన సందర్భంగా మిరపకాయ టపా శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోస్టల్ శాఖ ప్రత్యేకంగా రూపొందించిన పోస్టల్ కవరును రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆవిష్కరించారు

## 2021లో 100సార్లకు పైగా ఇంటర్నెట్ షట్‌డౌన్

అభిప్రాయాల వెల్లడికి గానీ, సమాచారాన్ని సత్వరమే చేరవేయడంలో గానీ ఇంటర్నెట్టే కీలకం. అలాంటిదీ 2021లో భారత ప్రభుత్వం 106 సార్లు ఇంటర్నెట్‌కు అంతరాయం కలిగించిందట. డిజిటల్ హక్కుల న్యాయవాద గ్రూప్ 'యాక్సెస్ నౌ' ఈ విషయాన్ని వెల్లడించింది. ఎన్నికలు, నిరసనలు, దేశ రాజకీయ పరిస్థితులను ప్రభావితం చేసే సంఘటన సమయంలో అధికారులు.. ఇంటర్నెట్‌కు అంతరాయం ఏర్పరచినట్లు ఈ నివేదిక తెలిపింది.

## లెక్కల పార్కు

పిల్లలు ఎక్కువగా భయపడేది లెక్కల సబ్జెక్టు గురించే కదా! ఆ భయాన్ని పోగొట్టాలని, ఆసక్తిగా లెక్కలు చేయాలన్న ఆలోచనతో ఒడిశాలో బర్గర్ జిల్లాలో పూజరిపాలి గ్రామ ప్రభుత్వ పాఠశాల్లో గత కొన్నేళ్లు లెక్కల టీచర్‌గా సుభాష్ వినూత్నంగా20గజాల విస్తీర్ణంలో లెక్కల పార్కును ఏర్పాటు చేసారు.ఆ పార్కులో పెయింటెడ్ రాళ్లపై ప్లస్, మైనస్, ఇన్‌టు, ఇతర గణిత చిహ్నాలు ఉంటాయి. బెంచీలపై రేఖాగణిత ఆకారాలు, సంఖ్యలు ఉన్నాయి. మొక్కలపై గణిత శాస్త్రం ప్రాథమిక సూత్రాలు రాసి ఉంటాయి. వివిధ గణిత శాస్త్రవేత్తలు, వారి సిద్ధాంతాల సమాచారం గోడల మీద పెయింటింగ్ వేశారు. విశ్లేషణతో కూడిన కొన్ని లెక్కలు స్టాండులుగా ఉంచారు. వర్ణమాలలు, సంఖ్యలు, మ్యాప్‌లపై అభ్యాస సామగ్రిని పెయింట్ చేసి చెట్ల కొమ్మలకు వేలాడదీశారు. రెండు నెలల క్రితమే ప్రారంభమైన ఈ పార్కు చిన్నారులకు సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా మారింది.

## సిఐఎ తొలి చీఫ్ టెక్నాలజీ ఆఫీసరుగా భారత సంతతి వ్యక్తి

అమెరికా గూఢచర్య సంస్థలో భారతీయ అమెరికన్‌కు కీలక పదవి దక్కింది. సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సిఐఎ) తొలి చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్(సిటిఒ)గా భారత సంతతికి చెందిన నంద్ ముల్చందాని నియమితులయ్యారు.




# దార్శనికుడు మన దాచూరి రామిరెడ్డి

(గత సంచిక తరువాయి భాగం)

రామిరెడ్డి గారి లాంటి ఉద్యమ నిర్మాతలను వాళ్ళ వ్యక్తిగత నిరాడంబరత, నిబద్ధత, స్నేహశీలత లాంటి అంశాలతో మాత్రమే కొలిచి చూడలేము. అవన్నీ మంచి నాయకుడికి వుండాల్సిన తప్పనిసరి లక్షణాలు. కాదనలేము. కానీ వాళ్ళు మొదట ఉద్యమ నిర్మాతలు. సర్వశక్తులు దానికోసం ఒడ్డారు. బలమైన సంఘ నిర్మాణమే తాము నమ్మిన లక్ష్యానికి ఏకైక మార్గమన్న వాళ్ళ అవగాహనే వాళ్ళనిలా నడిపించింది. ఇంకా చెప్పాలంటే ఈ కృషిలోనే వాళ్ళు పరిణతుల య్యారు. వ్యక్తిగత బలహీనతల్ని, పరిమితుల్ని దాటి ఎదిగారు. మనలాంటి దేశంలో గొప్ప వాళ్ళని అందనంత ఎత్తుకు పెంచడం, విగ్రహాలు పెట్టి పాలాభిషేకాలు చెయ్యడం, ఆవిమర్శనీయ ఆరాధ్యుల్నిగా మార్చడం ఒకవైపూ; వాళ్ళలోని తేలిక పాటి పాపులర్ అంశాల్ని ముందుకు తెచ్చి సారాన్ని విస్మరించడం మరోవైపు మామూలుగా జరుగుతుంటుంది. ఈ మధ్య కొన్ని శక్తులు పనిగట్టుకొని కూడా ఈ పని చేస్తున్నాయి. గాంధీజీని పరిశుభ్రత ప్రతీకగా మార్చి ఆయన ఏ సామరస్య, సౌభ్రాతృత్వాల కోసం సర్వస్వం ఒడ్డాడో, చివరికి ప్రాణాలే అర్పించాడో దాన్ని మాత్రం వెనక్కి నెట్టడం మనం చూస్తూనే వున్నాం. రామిరెడ్డిగారిని స్మరించుకొనేపుడు కూడా ఆయన దేనికింతకాలం ఇంతమందిలో నిత్య స్ఫూర్తిగా మారాడో, దేన్ని మనకు అందించి భద్రంగా కాపాడుకొమ్మని చెప్పి వెళ్ళాడో దాన్ని మనం విస్మరించే ఏమరుపాటు మాత్రం ఎన్నటికీ చెయ్యకూడదు.



వి.బాలసుబ్రహ్మణ్యం
పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్

## సంఘ నిర్మాణమే రామిరెడ్డి సర్వస్వం

రామిరెడ్డి గారు సంఘ నిర్మాత, ఏ లక్ష్యానికైనా సంఘటిత నిర్మాణం లేకుండా ముందుకెళ్ళడం అసాధ్యం. కానీ అలాంటి సంస్థలేమీ ఆకాశాన్నించి వూడి పడవు. సమాజ గర్భంనుంచి చీల్చుకొని రావు. వాటిని అహోరాత్రులు శ్రమించి, ఆటుపోట్లకు తట్టుకొని, అణువణువూ కూడదీసు కొంటూ ఓపిగ్గా నిర్మించుకోవాలి. కొన్ని ఆనుల్లంఘనీయ మైన పద్ధతులు దానికుండాలి. ఇదొక సామాజికావసరం, ఇదొక జీవిత లక్ష్యం, ఇదే సర్వస్వం రామిరెడ్డిలాంటి ఉద్యమ దార్శనికులకు. ఈ దారిని ఆయన తనకంటే ఎంతోముందు మహోన్నత మానవీయ సమసమాజం లక్ష్యంగా జీవితాలనర్పించిన వారి నుంచి వినయంగా నేర్చుకొన్నాడు. వారి ఉత్తేజాన్ని వొళ్ళంతా నింపుకొని ముందుకు నడిచాడు.

ఇంతకుముందే చెప్పినట్టు ఇప్పటిలాగా టీచర్లు ఆ కాలంలో అందుబాటులో వుండే వారు కాదు. సులభంగా సంఘాలు మారేవారు గాదు. సంఘం పెట్టడం మంచినీళ్ళ మర్యాదగా వుండేది గాదు. అందువల్ల రామిరెడ్డిగారు ఓపిగ్గా ఊరూరూ తిరిగి, ఒక్కకొక్కర్నీ పట్టుకొని, తీరిగ్గా నచ్చజెప్పి కార్యకర్తలుగా మలుచుకోడానికి సర్వశక్తులు వొడ్డారు. అలా ఆయన ఉమ్మడి రాష్ట్రంలో వందల మందిని స్వయంగా కలిసి వుంటాడు. యుటియఫ్‌లోకి తీసుకొచ్చి వుంటాడు. దీనిక్కావల్సింది ఆవేశంగాదు, పాండిత్యంగాదు. ఓపికే! రెండోది ఒక నమ్మకం కల్గించడం. ఇవి రెండూ ఎంతవున్నా ఒక సిద్ధాంతం, ఆదర్శం లేకుంటే ఒక్కడుగూ ముందుకు పడదు. పడినా మూడడుగులు మళ్ళీ వెనక్కి పడకతప్పదు. నేననుకొంటాను డి.ఆర్. జీవితంలో ఇదే కీలకం. ఇక్కడే ఆయన నిత్యస్ఫూర్తి అయ్యాడు.

అప్పటికి రాష్ట్రంలో 23 జిల్లాలున్నాయి. కానీ ఒక చేతివేళ్ళను లెక్కించ డానికి కూడా యుటియఫ్ జిల్లా శాఖలు సరిపోవు. వ్యూహాత్మకంగా ఐక్యఉపాధ్యాయ ఉద్యమాన్ని నమ్మే వారున్నచోట, కొందరినైనా ఒప్పించగల చోట మొదట ఉద్యమాన్ని ప్రారంభించాల్సి వచ్చింది. ఈ క్రమంలో రామిరెడ్డిగారు రాయలసీమ, దక్షిణాంధ్ర జిల్లాల మీద కేంద్రీకరిస్తూ రాష్ట్రమంతా పర్యటించేవారు. ఆ రోజుల్లో సమితి శాఖలే జిల్లా శాఖలు. క్రమంగా గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో రాష్ట్ర దక్షిణకోస్తా ప్రాంతాన, ఉభయగోదావరి జిల్లాల్లో ఉత్తరకోస్తా ప్రాంతాన, తెలంగాణా లోని ఖమ్మం నల్గొండ, వరంగల్ జిల్లాల్లోనూ యుటియఫ్ స్పష్టమైన నిర్మాణ రూపాన్ని సంతరించుకొంది. అచిరకాలం లోనే ఖమ్మం, తూర్పుగోదావరి, ప్రకాశం, నెల్లూరు ఇల్లాలు బలమైన కేంద్రాలుగా మారాయి. కానీ ఉత్తరాంధ్ర రాయలసీమల్లోనూ, మెజార్టీ తెలంగాణా ప్రాంతంలోనూ కాళ్ళూనడం కష్టంగానే వుండేది. హైదరాబాద్‌లో యుటియఫ్ స్థాపనా, విస్తరణా చాలా కీలకంగా, క్లిష్టంగా మారాయి. ఎయిడెడ్ విద్యా సంస్థల సమస్యల్ని పట్టుకొని, ఒక్కో సంస్థకూ విస్తరించి వీర సైనికులనదగ్గ కార్యకర్తలకు తర్ఫీదునిచ్చి రామిరెడ్డిగారే దీన్ని సాధించారు. రాజధానిలో యుటియఫ్ కేతనం ఎగరడంతో అన్ని పోరాటాలకు అది కొండంత తోడుగా నిలబడింది. ఎయిడెడ్ విద్యా సంస్థలు యుటియఫ్‌కు పెట్టని కోటలుగా మార్చుకోడంలో ఆయన వ్యూహం అద్భుతంగా ఫలించింది. దీంతో ఎయిడెడ్ టీచర్ల జీవితాల్లో కూడా కొత్త వెలుగులు ప్రసరించాయి. మంచి కార్యకర్తలు యుటియఫ్‌కు లభించారు. అలాగే నగరాల్లో, మున్సిపాలిటీల్లో విస్తరించడం కూడా వ్యూహాత్మకమే. జిల్లా కేంద్రాలు బలపడ్డదానికి ఇవి కీలకం. పట్టణ శాఖల నిర్మాణం ఆ రోజుల్లో బాగా కష్టంగా వుండేది. కేంద్రీకరించి, స్థానిక సమస్యలపై పోరాడి దీన్ని సాధించడంలో రామిరెడ్డిగారి చొరవ వ్యూహం ఎంతో విలువైనవి.

### ఆచరణే ఆదర్శంగా

ఊరకే కార్యకర్తలు రారు. నాయకులూ కాలేరు. నమ్మకమూ కుదరదు. ఇందుకోసం ఎవరి సమస్యనూ వదలకుండా, స్థానిక పోరాటాల్ని విస్తరింపచెయ్యడం కూడా (ఇప్పుడివి బాగా తగ్గాయి) రామిరెడ్డిగారి వ్యూహాల్లో ఒకటి. అందుకోసం ఆయన ప్రతి యాజమాన్య, కేడర్ సమస్యనూ ఆకళింపు చేసుకొన్నారు. అందరికీ నాయకుడనిపించు కొన్నాడు. చివరికి జిఓల రామిరెడ్డిగా మారిపోయ్యాడు. జనం సమస్యల్ని ఆకళింపు చేసుకోడంలో వాటిపై ఎక్కడి పోరాటాలక్కడ చెయ్యడంలో, అట్టడుగు ఉపాధ్యాయులతో సంబంధాలు నెరపుకొని వారిలో ఒక విశ్వాసం కల్గించడంలో మాత్రమే నాయకుడి అసలు సామర్థ్యం ఇమిడి ఉంటుంది. సిద్ధాంతాలు ఎంతగొప్పగా నమ్మినా, చెప్పినా అట్టడుగున మన ఆచరణ మాత్రమే మన సంఘ నిర్మాణానికి నిర్ణయాత్మకం అవుతుంది. ఇందులో రామిరెడ్డిని పోలినవారు చాలా అరుదు. రామిరెడ్డి ఏమీ చాలా మందిలా పండితోత్తముడు గాదు. వాగ్ధాటి గలవాడు కాదు. మహా రచయితాగాదు. చివరికి సిద్ధాంత కేసరీగాదు. కానీ ఆయన ఆచరణ వాది. ఆచరణకవసరమైన అధ్యయనం, పరిష్కార మార్గం వెతకడం, పోరాటాల్ని మలచడం, జనాన్ని సమీకరించడం, అధికార్లని ఒప్పించడం అన్నిటికీ మించి సగటు టీచరుకు ఒక గొప్ప విశ్వాసాన్ని కల్గించడం రామిరెడ్డి ప్రత్యేకతలు. అవే యుటియఫ్‌ను మూల మూలకూ విస్తరింపజెయ్యగలిగాయి. వందలమందిని రాటుతేల్చి కార్యకర్తలుగా, నాయకులుగా మార్చగలిగాయి. మన సంఘాన్ని ఈ స్థాయికి తేగల్గాయి.

### జనమే అసలు బలం

సంఘ నిర్మాణంలో రామిరెడ్డిగారి నుంచి మనం నేర్చుకోవల్సిన వాటిలో చాలా ముఖ్యమైంది విస్తృత జన సమీకరణను గొప్ప వ్యూహంగా ఆచరించడం. విద్యా సదస్సులు, మహాసభలు పేర ఆ రోజుల్లో రాష్ట్ర, జిల్లా కేంద్రాలల్లోనే గాదు ప్రాంతీయంగా కూడా పెద్దఎత్తున ఉపాధ్యాయుల్ని సమీకరించడం, ఎక్కడెక్కడి వక్తలనూ పిలిపించడం, స్థానిక ప్రముఖుల్ని తోడు తెచ్చుకోడం, బలప్రదర్శన చేసి నిరంకుశాధికార్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తించడం, అసలు ఒంటిచేత్తో వేలమందిని ఒక్క చోటికి తేవడం రామిరెడ్డి గారికి తెలిసినంతగా ఎవ్వరికీ తెలియదు. ఎన్ని వేలమందినైనా అత్యంత క్రమశిక్షణతో నడిపించడం, అన్ని వసతులూ కల్పించి తృప్తిపరచడం, తిరిగి వెళ్ళేప్పటికి ఉత్తేజాన్ని జండాను సగర్వంగా మోసుకెళ్ళేలా చేయడం ఇదంతా రామిరెడ్డిగారు చూపిన ఒరవడే. ప్రకాశం జిల్లా నేటికీ ఈ ఒరవడిని ప్రాంతీయ కేంద్రాల్లో కూడా కొనసాగించడం ఆయన నేర్పిన విద్యతోనే.

పోరాటాల్లోనూ విస్తృత భాగస్వామ్యం వుండేలా చూచుకోడం ఏ ఉద్యమానికైనా ప్రాణంలాంటిది. పోరాటాలతో ఎంత అట్టడుగు వారిని కదిలించగలం, ఏ మేరకు భాగస్వాముల్ని చేయగలం అనేది చాలా విలువైంది. ఆ రోజుల్లో హైదరాబాదే పెద్దపెద్ద పోరాటాలకు కేంద్రమయ్యేది. దూరమైనా, ఇప్పటిలా ప్రయాణ సాధనాలు లేకున్నా ఎలా వేలాదిమంది వచ్చే వారు? పోలీసు స్టేషనల్నీ టీచర్లతో ఎలా నిండిపోయేవి? తలచుకొంటే ఆశ్చర్యమేస్తు ంది. జిల్లా స్థాయి పోరాటాలు కూడా అంతే. ఇక మహాసభలైతే చెప్పనక్కరలేదు. ఇది వ్యూహమో, ఎత్తుగడో మాత్రమేగాదు సంఘానికి ఇదే కీలకం. ఓ వందమందిమో, వెయ్యిమందిమో ఎంతకైనా తెగించే వాళ్ళం వుండొచ్చు. కానీ దాంతో సరిపోదు. మన వెనక వేలమంది వుండాలి. మనం పదడుగులు ముందుకేస్తే వాళ్ళు నాలుగడుగులైనా వెంట రావాలి. మందిని వదిలేసినప్పుడు మాత్రమే "సాహసాలు" సంఘంలో మొదలవుతాయి. కావల్సింది వీరావేశం కాదు వెంట వేలాది జనం. రామిరెడ్డి గారు దీన్ని పదే పదే గుర్తు చేసేవాడు. ఇలా ఎంత జనాన్ని కదిలించగల్గితే అంత మంచి కార్యకర్త కింద లెక్క. అదే ఆయన తూకపు రాయి.

సంఘ నిర్మాణంలో గతానుగతికత్వం సరిపోదు. తాత్కాలికత, స్తబ్దత అసలే పనికిరావు. సమాజం ఎప్పుడూ నిత్య ప్రవాహశీలి, అది డైనమిక్‌గా వుంటుంది. దీర్ఘకాలిక అవసరాల్ని ముందుగా గుర్తించకున్నా; మారుతున్న అవసరాలను ఉపాధ్యాయుల స్పృహను అంచనా వెయ్యలేకపోయినా మనం స్తబ్దతలోకి వెళ్ళిపోతాం. కాలం చెల్లిన వాళ్ళ మవుతాం. ఈ దూరదృష్టి రామిరెడ్డిలో చాలా ఎక్కువ. ఇప్పటి యుటియఫ్ భవనాలనే చూడండి. నాకు బాగా గుర్తు హైదరాబాద్‌లో అంత నడిబొడ్డున మన కార్యాలయం ఎలా ఏర్పడిందో! ముందూ వెనకా చూడకుండా ఆయన ముందు నిలబడ బట్టే అది సాధ్యమైంది. ఈ విషయంలో వెంకటస్వామిగారి ముందు చూపు కూడా చాలా గొప్పది. విజయవాడ ఆఫీసు ఆయన చొరవతో ఏర్పడిందే. జిల్లాలన్నిటా ఓ యజ్ఞంలా మనం ఆఫీసులు నెలకొల్పుకొన్నాం. వారి మార్గదర్శకంలో వాటినెలా నడుపుకోవాలో కూడా నేర్చుకొన్నాం.

### ముందు చూపు

మన డైరీలు, వాల్ క్యాలెండర్లు, స్టిక్కర్స్ క్యాలెండర్లు, పదో తరగతి ప్రశ్నాపత్రాలు, అధ్యాపక దర్శినీలు – ఇలా ప్రతి ఒక్కటీ రామిరెడ్డి గారి సృజనే. వీటికి మొదట వీలున్నంత ఎక్కువ వ్యతిరేకత వచ్చేది. పోరాడి, ఒక్కోసారి మొండిగా తెగించి ఒక్కో దాన్నీ ఆయన ప్రవేశ పెట్టాడు. ప్రతిదీ అద్భుతంగా విజయవంతమయ్యాయి. ఇతర సంఘాలకూ ఆదర్శమయ్యాయి. అధ్యాపకదర్శినీలు రామిరెడ్డి గారి కృషిలో కలికితురాయిలు. వీటి కోసం ఆయన ఎంత శ్రమించాడో, తనతో ఒక బృందాన్ని ఎలా తోడు పెట్టుకొని రాత్రింబవళ్ళు కృషి చేశాడో ఇప్పుడు చాలామందికి తెలియకపోవచ్చు. ఇదో పెద్ద శోధన, పరిశోధన. ఉపాధ్యాయుల్లోనే గాదు అధికారుల్లో, ఉద్యోగుల్లో ప్రతి కార్యాలయంలో ఇవి యుటియఫ్‌కు ఎనలేని గౌరవాన్ని సంపాదించి పెట్టాయి. దీనికంటెమించి సగటు టీచరుకు కార్యకర్తకూ కొండంత శక్తిని అందించాయి.

ఉపాధ్యాయులుగా మహిళలు పెరుగుతూ వుండటం, కేరళ లాంటి రాష్ట్రాల్లో ఉద్యమాల్లోనూ గణనీయంగా వారి పాత్ర కన్పించడం ఆనాటి నాయకత్వాన్ని ఆలోచింపజేసాయి. పట్టుపట్టి ఎంపికచేసి మహిళల్ని ఎవరినో కొందరిని ముందు నిలబెట్టడం ఒక అసిధారావ్రతంగా రామిరెడ్డి గారు పాటించాడు. మొదట తమ

(తరువాయి 8వ పేజీలో)










# పోరుగర్జన బైక్ ర్యాలీ - ఛలో సిఎంఓ

ఏప్రిల్ 25న యుటియఫ్ తలబెట్టిన "సియం కార్యాలయం ముట్టడి" పిలుపు రాష్ట్రం పెను సంచలనం సృష్టించింది. ప్రభుత్వ మేర్పడిన తర్వాత ఇటువంటి పిలుపు ఏ పక్షమూ ఇవ్వలేదు. ఫిబ్రవరి 3వ తేదీ స్థాయి ఉద్యమం మరోసారి పునరావృతం అవుతుందే మోనని ప్రభుత్వ యంత్రాంగం కంగారు పడింది. అందుకే సిపిఎస్ రద్దుకై ఇచ్చిన హామీ నెరవేర్చాలని ఉద్యమించిన ఉపాధ్యా యులను పలు నిర్బంధాలకు గురిచేసి ఉద్యమాన్ని అణచివేసింది. ఈ ప్రయత్నంలో ప్రభుత్వం గెలిచి ఉండవచ్చు. కాని మరో తీవ్రమైన పోరాటానికి కావలసిన భూమిక ఏర్పడిందనేది కాదనలేని సత్యం.

రాష్ట్రంలో అమలవుతున్న విద్యారంగ సంస్కరణలతోబాటు సిపిఎస్ రద్దు అంశంపై ఉద్యమించాలని అనంతపురంలో మార్చి 12,13,14 తేదీలలో జరిగిన 16వ రాష్ట్ర మహాసభలలో నిర్ణయించిన సంగతి తెలిసినదే. రాష్ట్ర మహాసభల నిర్ణయం ప్రకారం సిపిఎస్ రద్దుకై ఉద్యమించడానికి ఏప్రిల్ 3వ తేదీన తిరుపతిలో వేలాదిమంది ఉపాధ్యాయులతో పెద్ద ఎత్తున ర్యాలీ, బహిరంగ సభ జరిగాయి. ఈ సందర్భంగానే సిపిఎస్ రద్దుపై చేసే పోరాటనికి కలిసివచ్చే సంఘాలను కూడగట్టాలని, 15వ తేదీ వరకు విస్తృతంగా ప్రచారం చేయాలని, ఏప్రిల్ 18వ తేదీ నుండి 25 వరకు బైక్ ర్యాలీలు చేపట్టాలని, అప్పటికే ప్రభుత్వం స్పందించకపోతే మరోపెద్ద పోరాటానికి పిలుపునివ్వాలని నిర్ణయించాము.

నిర్ణయం మేరకు రాష్ట్రమంతటా విస్తృత ప్రచారం జరిగింది. ఒకవైపు తీవ్రమైన ఎండలు, మరోవైపు వార్షిక పరీక్షల మధ్య శ్రీకాకుళం, విజయనగరం, చిత్తూరు, అనంతపురంల నుండి ప్రారంభమైన ర్యాలీలు రాష్ట్రంలోని 24 జిల్లాలలో 195 కేంద్రాల గుండా విజయవాడవైపు ఉత్సాహభరితంగా సాగాయి. 10,206మంది కార్యకర్తలు బైక్‌లతో పాల్గొన్నారు. ఏపిటిఎఫ్ 1938, సిపిఎస్‌యుఎస్, సిపిఎస్ఇఏ, పిఆర్‌టియు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతోబాటు వివిధ ప్రజాసంఘాలు ఆ,యా కేంద్రాలలో మద్దతునిచ్చారు.

యుటియఫ్ తలబెట్టిన బైక్‌ర్యాలీలు రాష్ట్రమంతటా తీవ్ర ప్రభావం కలిగించడంతో ఏప్రిల్ 25వ తేదీన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సంఘాలతో సిపిఎస్‌పై చర్చలంటూ ప్రకటించింది. పిఆర్‌సి సందర్భంగా ప్రభుత్వం నిర్వహించిన సమావేశాల అనుభవంతో కార్యకర్తలెవరు ప్రభుత్వ ప్రకటనను విశ్వసించలేదు సరికదా ప్రభుత్వం ప్రక్కదారి పట్టిస్తోందనే అనుమానాలు రేకెత్తాయి. ఈ నేపథ్యంలో చర్చలతో కాలయాపన చేయవద్దని, సిపిఎస్ రద్దుపై ప్రభుత్వం 25వ తేదీలోపు స్పష్టమైన విధానం ప్రకటించాలని లేని పక్షంలో ఏప్రిల్ 25వ తేదీన సిఎం కార్యాలయం ముట్టడిస్తామని ప్రకటించడంతో ప్రభుత్వంలో అలజడి ప్రారంభమైంది.

ప్రెస్‌మీట్ ముగిసిన కొద్ది సేపటిలోనే బైక్ ర్యాలీలను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డగించడం, ర్యాలీలలో పాల్గొన్నవారిని పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం, బైండ్‌ఓవర్ చేయడం చకచకా జరిగిపోయాయి. నిర్బంధాలకు బెదిరేది లేదని, సిపిఎస్ రద్దుపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయకపోతే వేలాదిమందితో సిఎం కార్యాలయాన్ని ముట్టడి చేసి తీరుతామని రాష్ట్ర నాయకత్వం ప్రకటించింది.

ఫిబ్రవరి 3 "ఛలో విజయవాడ" అనుభవంతో ముఖ్యమంత్రి కార్యాలయం చుట్టూ ఇనుపకంచెలు ఏర్పాటు చేయడంతోబాటు వందలాది పోలీసులను మొహరించారు. మరోప్రక్క నిఘావర్గాలు, పోలీసులు వాలంటీర్ల సహకారంతో ఉపాధ్యాయులను పోలీసు స్టేషన్లకు పిలిపించి విజయవాడ పోవద్దని బెదిరించారు. బలవంతంగా సంతకాలు చేయించుకున్నారు. అయినా యుటియఫ్ కార్యకర్తలు వచ్చి తీరుతారని భావించిన ప్రభుత్వం విజయవాడ నగరంతోబాటు రాష్ట్రమంతటా విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ఎక్కడికక్కడ నిర్బంధించాలని ఆదేశాలు జారీచేసింది. రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను అరెస్టుచేసి అజ్ఞాతంలో ఉంచింది. సుమారు 5000మందిని అరెస్టులు, బైండ్‌ఓవర్‌లు, ఎమ్మెల్సీలతో సహా 2700 గృహనిర్బంధం చేసారు.

(తరువాయి 10వ పేజీలో)

(6వ పేజీ తరువాయి)

# దార్శనికుడు మన దాచూరి రామిరెడ్డి

భార్యతలతోనే ప్రారంభించమని కార్యకర్తల్ని పురాయించాడు. తనతోనే దీన్ని మొదల పెట్టాడు. ఆ రోజుల్లో ఎన్ని కష్టాలున్నా ఒక మంచి మహిళా టీమ్ తయారైందంటే ఆయన ప్రయత్న ఫలితమే. ఇప్పుడీ సమస్యను చాలా వరకు మనం పరిష్కరించుకోగలిగాము. కాలమూ మనకు కలిసి వచ్చింది.

### ఎదురీతలు

కొన్ని సందర్భాల్లో రామిరెడ్డిగారు ఎంతదూరమైనా ఎదురీద డానికీ, ఎన్ని విమర్శల్ని అయినా ఎదుర్కోవడానికీ సిద్ధపడేవాడు. విస్తృత ప్రయోజనాల్ని దృష్టిలో పెట్టుకొని తన వాదానికి కట్టుబడే వాడు. తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి స్పెషల్ టీచర్ల పేరుతో రూ. 398/–ల వేతనంతో వేలాది ఉపాధ్యాయుల్ని నియమించేందుకు నిర్ణయించింది. అప్పటిదాకా రెగ్యులర్ వేతనంతో పనిచేసే టీచర్లుతప్ప ఈ అరకొర వేతన శర్మ విధానం విద్యారంగంలో లేదు. ఇది చాలా మందికి మింగుడు పడలేదు. కానీ ఆయన దీన్ని స్వాగతించారు. 'వేలమందికి కొత్తగా ఉద్యోగాలు వస్తున్నాయి. టీచర్ల సంఖ్య బాగా పెరుగుతోంది. రానీయండి. లోపలికి వచ్చాక వారి హక్కులు కోసం పోరదాడదాం' అనే వాదన ముందుకు తెచ్చారు. చివరికదే నిజమైంది. సరైందనీ రుజువైంది.

అలాగే 2009లో ఉన్నత పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రవేశ పెట్టారు. వేల స్కూల్ అసిస్టెంట్ పోస్టులు కొత్తవి వచ్చాయి. అంతపెద్ద ఎత్తున ప్రమోషన్లు లభించడం ఎప్పుడూ జరగలేదు. కానీ దీనికి ఉ మ్మడి సర్వీసు రూల్సు అడ్డం వచ్చాయి. కోర్టులో ఏళ్ళతరబడి వ్యాజ్యం నడుస్తోంది. 'ఏ యాజమాన్యపు టీచర్లకు ఆ యాజమాన్య పాఠశాలల్లోనే ప్రమోషన్లు ఇచ్చేద్దాం' అనేది రామిరెడ్డి గారి ప్రతిపాదన. ఇక ఉమ్మడి సర్వీస్ రూల్సు అటకెక్కినట్టేనన్నది అందరి ప్రతివాదం. అప్పుడు యుటియఫ్ పెద్ద దోషిగా మారిపోయింది. ఎంత ఎదురీదాల్సి వచ్చిందో! కానీ నిలబడ్డాం. వేలమందికి ఒకేసారి ప్రమోషన్లు వచ్చాయి. ప్రభుత్వ పాఠశాలలూ బాగు పడ్డాయి.

రీగ్రూపింగ్ స్కేళ్ళలోనూ ఇదే పరిస్థితి. పండితులు తమకు అన్యాయం జరిగిందన్నారు. హెడ్‌మాస్టర్లు తమతో స్కూల్ అసిస్టెంట్లు 15 ఏళ్ళలో సమానమైనపోతారని ఎదురు తిరిగారు. చాలా సంఘాలు కూడా టీచర్ల విస్తృత ప్రయోజనాలకన్నా క్యాడర్ ప్రయోజనాలకే మొగ్గాయి. రెచ్చగొట్టాయి. ఏటికి ఎదురీది యుటియఫ్ నిలబడింది. రామిరెడ్డి గారే రీగ్రూపింగ్ స్కేళ్ళ రూపకర్త అనేది జగమెరిగిన సత్యం. ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ కోసం సెకండరీ గ్రేడ్లకు పిఏటి (పరీక్ష) తప్పనిసరి చేసినప్పుడూ ఇదే రభస జరిగింది. సెకండరీ గ్రేడ్లకు బిఇడిల స్కేలు కావాలంటే వారంతా డిగ్రీ బిఇడి చెయ్యలేరు. ప్రత్యామ్నాయంతో తప్ప ఈ సమస్య పరిష్కారం కాదు. రామిరెడ్డిగారు అప్పుడు చూపిన చొరవ అద్భుతమైంది. సహజంగానే ఇలాంటి సందర్భాల్లో ఆయన పెద్ద "వివాదాస్పదు"డయ్యాడు. అయినా ఆయనే మాత్రం లెక్క చెయ్యలేదు. ఇలాంటి సందర్భాల్లోనే గాదు నిర్మాణంలో ఎదురయ్యే చిక్కుల్లో సైతం ఆయన అణువంత కూడా రాజీపడేవాడు కాదు. పదవి కోసం ఎవ్వరైనా ఆశ పడితే కఠినంగా మొహం మీద 'ఈ గుడ్డు మురిగిసి పోయ్యినట్టే లెక్క" అనేసేవాడు.

### మేరునగ ధీరత్వం

ఒక నాయకుడికి దార్శనికతా స్పృహా వున్నంత మాత్రాన సంఘాన్నంతటినీ దానికనుగుణంగా తీర్చిదిద్దడం అంత సులభమేమీ కాదు. రామిరెడ్డి గారికి ఈ అనుభవాలూ తక్కువేమీగాదు. టీచర్లు గ్రామాల్లో వుండాలనీ, పేదల మధ్య నివసించాలనీ, వారికి తోడుగా నిలబడాలనీ కనీసం వారితో మంచి సంబంధాలు నెరపుకోగల్గాలనీ ఆయన మాటి మాటికి ఉద్బోధించేవాడు. సామాజిక స్పృహ లేకుంటే మన ఉద్యమం కూడా నిలదొక్కుకోలేదని నిరంతరం హెచ్చరించేవాడు. యుటియఫ్ పేదలపక్షపాతిగా ఒక 'దృక్పధాన్ని' ఒంటపట్టించుకోవాలని తపనపడే వాడు. మంచి టీచర్లు మాత్రమే మంచి కార్యకర్తలు కాగలరని చాలా గట్టిగా నమ్మిన వాళ్ళలో రామిరెడ్డి గారు ప్రథముడు. టీచర్లను బాగా చదువు చెప్పంటే, సక్రమంగా బడికి పొమ్మంటే సభ్యత్వమే అడగలేమనే ధోరణి కూడా సంఘాల్లో ఆ రోజుల్లో బలంగా వుండేది. దీన్ని ఛేదించాలన్నది రామిరెడ్డి గారి ప్రయత్నం పట్టుదలా! మన బడినీ, వ్యవస్థనూ కాపాడుకోకపోతే మనల్ని ఎవ్వరూ కాపాడలేరని ఆయన ఆవేదన పడేవాడు. కానీ ఆయన కళ్లముందే ప్రభుత్వరంగం పలచబడ సాగింది. ప్రజలకు దూరం కాసాగింది. ప్రైవేట్ రంగం జడలు విప్పింది. పిల్లలు తగ్గిపోయి మన స్కూళ్ళు మూతబడసాగాయి. దీని ఫలితాలు మనమిప్పుడు చూస్తూనే ఉన్నాం.

ఉద్యమ నిర్మాణంలో ఆటుపోట్లూ, ఎదురీతలూ కూడా తప్పనిసరి. ఒక్కోసారి అవి మహా మహా నాయకులకు కూడా తలనొప్పి పుట్టించి వెనక్కు లాగుతాయి. ఇలాంటివీ రామిరెడ్డి గారికి తటస్థపడలేదనేమీ చెప్పలేము. అయితే వాటినాయన ఓపిగ్గా ఎదుర్కొన్నాడు. పాఠాలు నేర్చుకొన్నాడు. అవసరం వచ్చినప్పుడు సరిదిద్దుకొన్నాడు. ఇష్టం లేకున్నా కొన్ని చేదు నిజాల్ని దిగమింగి ముందుకు మనల్ని అందరినీ నడిపించాడు.

కొత్తతరం రావడం, కొత్త పరిస్థితులు తలెత్తడం, పాత నాయకులు వెనక్కి తగ్గాల్సిన తరుణం ఆసన్నంగావడం మామూలే. కానీ వీటిని ఒప్పుకోడం చాలా కష్టం. రామిరెడ్డిగారి నుంచి ఈ విషయంలో నేర్చుకోవల్సిన పాఠాలు చాలా విలువైనవని నా అభిప్రాయం. ఆయన మారుతున్న కాలానికనుగుణంగా చాలా వేగంగా మారేవాడు. కానీ ఎంత పరుగెత్తినా ఒక వయసొచ్చాక ఎక్కడో ఒకప్పుడు వెనకబడి పోతామన్న స్పృహ రామిరెడ్డి గారికున్నంతగా నేనెరిగిన వారిలో చాలామందికి లేని మాట వాస్తవం!

చివరగా ఒక్క అనుభవాన్ని చెప్పి ముగిస్తాను. భీమవరం యుటియఫ్ మహాసభ (1981) ప్రారంభం కాబోతోంది. వేలమంది ఉపాధ్యాయులు సభా ప్రాంగణానికి మెల్ల మెల్లగా చేరుతున్నారు. ఒక నడి వయస్సు పెద్దాయన పంచె ఎగగట్టి మరుగుదొడ్లన్నీ పరిశీలిస్తున్నాడు. బక్కెట్‌తో నీళ్ళు పోసి శుభ్రం చేస్తున్నాడు. ఓ గంట తర్వాత మహాసభ మొదలైంది. వేలమందితో సభాస్థలి కిటకిటలాడు తోంది. ఆ మహాసభకు ఆ పెద్దాయనే అధ్యక్షుడు. ఆయనెవరో మళ్ళీ చెప్పనవసరం లేదనుకొంటాను! ☯

# మన బడి

# ప్రగతి పథంలో దూసుకుపోతున్న ప్రభుత్వ పాఠశాల కింతలి


శ్రీకాకుళం జిల్లాపొందూరు మండలంలో గ్రామీణ బాలలకు పట్టు కొమ్మలా నిలుస్తోంది పైడి లక్ష్మీనారాయణ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కింతలి.







1953లో పైడి లక్ష్మీనారాయణగారు సుమారు 5 ఎకరాలు భూమిని వితరణ చేయగా ఈ పాఠశాల ఏర్పడింది.నేటికి 69 సంవత్సరాలు పూర్తిచేసుకుని ఎందరో ప్రతిభా వంతులను తయారు చేసిన మరో అభినవ శాంతినికేతన్‌గా పల్లె ప్రాంతములో నెలకొన్నది. ఇంతింతై వటుడింతై అనుచందాన అభివృద్ధి పథంలో నడుస్తోంది.



మన బడి-నాడునేడు ద్వారా తరగతి గదులతో పాటు అన్ని సదుపాయాలు కల్పించుకొని నవ్యశోభను సంతరించుకుని ఆకర్షణీయమైన వాతావరణంలో విద్యార్థులకు తల్లిదండ్రులకు సంతృప్తిని అందిస్తూ అధిక సంఖ్య లోపిల్లలుచేరే విధంగా సిద్ధమైంది. మంచి విజన్ కలిగిన ప్రధానోపాధ్యాయులు బుడుమూరు గోవింద రావుతో పాటు మంచినైపుణ్యము, సమర్థత కలిగిన 23 మంది ఉపాధ్యాయులుతో, 5 గురు నాన్ టీచింగ్ సిబ్బందితో ఆంగ్ల తెలుగు మధ్యమాలలో బోధన సాగుతూ గత 10 సంవత్సరాలుగా శతశాతం ఉత్తీర్ణత సాధిస్తూ, అత్యధిక మంది జిపిఎ 10 సాధించడం ద్వారా జిల్లా అధికారుల ప్రశంశలు పొందడం, ఎన్.ఎం.ఎం.ఎస్.లో ఏడాదికి 3గురు చొప్పునఎంపిక కావడం పాఠశాల పనితీరును తెలియ జేస్తుంది. కింతలి చుట్టుప్రక్కల 25 గ్రామలతోపాటు శ్రీకాకుళం, విజయ నగరం, విశాఖపట్నం నుంచి కూడా పిల్లలు హాస్టల్ లో చేరి పాఠశాలలో చేరుతున్నారు. పాఠశాలలో బాలికలు బాలుర కంటే అధిక సంఖ్యలో ఉంటూ మంచి పోటీతత్వంతో విద్యాభ్యాసం చేస్తున్నారు.

కృత్యాధారంగా, విద్యార్థి కేంద్రీకృత, ప్రయోగపూర్వక బోధన ద్వారా, మాక్ పార్లమెంట్, డ్రామాటిజేషన్, సెమినార్లు, డిజిటల్ తరగతుల నిర్వహణ ద్వారా ఒత్తిడిలేని విద్య అందించ బడుతుంది. గ్రంథాలయం, వి లవ్ రీడింగ్ కార్యక్రమంతో విద్యార్థులలో పఠనాశక్తిని పెంచడం,

స్కౌట్స్ గైడ్స్, ఇంటాక్, జూనియర్ రెడ్‌క్రాస్, ఎన్.జి.సి. యాక్టివిటీస్, సైన్సుడే, మాథ్స్ డే, హిందీడే, ఆంగ్ల కార్యశాల, తెలుగు భాషాదినోత్సవాల నిర్వహణ. ఐ.ఐ.ఐ.టి., ఎన్.ఎం.ఎం.ఎస్.లకు ప్రత్యేక శిక్షణ నిర్వహించ బడుతోంది.



పూర్వ విద్యార్థులు గ్రామపెద్దల సహకారంతో మంచినీటి సదుపాయం, గ్రంథాలయపుస్తకాలు, విగ్రహాలనిర్మాణం జరిగింది.



పాఠశాలలో జిల్లా రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన గురువుల విద్యాబోధనతో పాఠశాల ఘనమైన కీర్తిని పొందుతోంది. డ్రాయింగ్ ఆర్ట్ కళల్లో రాష్ట్ర స్థాయి గుర్తింపును, సైన్సుఫెయిర్, మాథ్స్ టాలెంట్ టెస్టులకు, వ్యాసరచన, వక్తృత్వము, క్విజ్, పోటీలలో ఈ పాఠశాల పిల్లలు విజయాలు పొందడం గమనార్హం.



మండల, డివిజన్ స్థాయి ఆటల పోటీలు యోగా, సైన్సు ఎగ్జిబిషన్ పాఠశాలలో నిర్వహించ బడుతున్నాయి. ఈపాఠశాలపై మక్కువతో, ప్రయివేటు బడుల నుండి కూడా పిల్లలు ఈ పాఠశాలో చేరేటట్లు ఉపాధ్యాయులు ప్రతి ఊరు సందర్శించి ప్రేరణ కలిగించే తీరును విద్యార్థుల తల్లి దండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బందిని ప్రశంశిస్తూ ఉన్నారు.



ఇలా అన్ని రంగాల్లో అద్భుతంగా రాణిస్తున్న ఈ పాఠశాలను రాష్ట్ర స్థాయి విద్యాశాఖ అధికారులు, పలువురు రాజకీయ ప్రముఖులు సందర్శించి పాఠశాల పనితీరును అభినందించారు.



(7వ పేజీ తరువాయి)

## పోరుగర్జన బైక్ ర్యాలీ

అయినా 1400 మంది కార్యకర్తలు విజయవాడ చేరుకున్నారు. వచ్చిన వారిని వచ్చినట్లే అరెస్టులు చేసి ముట్టడి కార్యక్రమాన్ని భగ్నం చేసారు. అరెస్టు అయిన వారిని 25వ తేదీ రాత్రి 8 గంటల వరకు నిర్బంధించి ఉంచడంతో బాటు మరుసటి రోజు నుండి 6 నెలల వరకు ఎటువంటి ఆందోళనా కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఉపాధ్యాయుల పై బైండ్ఓవర్ కేసులు పెట్టి భయపెట్టే ప్రయత్నాలు కూడా సాగించారంటేనే ప్రభుత్వం ఉపాధ్యాయుల ఉద్యమం పట్ల ఎంతగా భయపడిందో అర్థమౌతుంది.

ప్రజల్లో, ఉద్యోగుల్లో పలుచన అవుతున్నామని గ్రహించిన ప్రభుత్వం కొన్ని దిద్దుబాటు చర్యలు చేపట్టింది. సిపిఎస్ రద్దు అంశంపై ఉద్యోగులతో చర్చించడానికి మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. దీనితో ఏప్రిల్ 25వ తేదీన జరిగిన చర్చలకు ఫైనాన్స్ అధికారులతోబాటు మంత్రివర్గ ఉపసంఘం కూడా హాజరు కావడం విశేషం. సిపిఎస్ విధానం ఉద్యోగులకు నష్టదాయకం అంటూనే సిపిఎస్ విధానంలో వచ్చే 20% పెన్షన్‌కంటే 33% గ్యారెంటేడ్ పెన్షన్ వచ్చేలా జిపిఎస్ విధానాన్ని ప్రతిపాదించారు.

సిపిఎస్ రద్దుపై ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూనే యుటియఫ్ కార్యకర్తలపై అమలు జరుగుతున్న నిర్బంధకాండను మీడియా ఎప్పటికప్పుడు ప్రసారం చేయడంతో ఖంగుతిన్న ప్రభుత్వం సిపిఎస్ బదులు జిపిఎస్ విధానం అమలు చేస్తామంటూ సరికొత్త నాటకానికి తెరతీసింది. పిఆర్‌సి సందర్భంగా వ్యవహరించినట్లుగానే ఉద్యోగుల ను, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రచారం ప్రారంభించడంతో ఉద్యోగుల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకధోరణి అంతకంతకూ పెరుగుతోంది.

జిపిఎస్, దాని పర్యవసానాలను వివరిస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయు ల్లో మరింత విస్తృతంగా ప్రచారం చేసి ఐక్యఉద్యమాన్ని నిర్మించే ప్రయత్నం యుటియఫ్ చేస్తోంది. అంతేకాదు పాత పెన్షన్ అమలు చేస్తానన్న ముఖ్యమంత్రి హామీ నెరవేరేవరకు నిరంతర ఉద్యమ పథాన్ని అనుసరిస్తుంది. ఉద్యోగుల పాలిట శాపంగా మారిన ఈ నూతన పెన్షన్ విధానం రద్దు అయ్యేవరకు జరిగే పోరాటలన్నిటికీ కార్యకర్తలు సదా సిద్ధంగా ఉండాలి.

# 11వ పిఆర్‌సిలో ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్


TSLN మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 11వ పిఆర్‌సి అమలు చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు జిఓ ఎంఎస్ నం.1 ఆర్థిక; తేదీ. 17.01.2022లో ఆటోమేటిక్ అడ్వాన్స్ మెంట్ స్కీమ్ స్కేళ్ళు అనెగ్జర్– IIలో ఇవ్వడం జరిగింది.

ప్రస్తుతం అమలులో ఉన్న ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీంనే కొనసాగిస్తూ స్వల్ప మార్పులు చేయటం జరిగింది. ప్రస్తుతమున్న 6/12/18/24 సం॥లకు అదనంగా 30సం॥ల సర్వీస్‌కు ఇంక్రిమెంట్‌కు అవకాశం కల్పించారు. 24 సం॥ల స్కేలులోనే ఈ ఇంక్రిమెంట్ మంజూరు చేయబడుతుంది. అందుకొరకు 24 సం॥ల స్కేలును ఇకనుండి ఎస్‌పిపి స్కేలు IIA/ఎస్ఏపిపి స్కేలు IIA గాను, 30 సం॥లకు ఇచ్చే ఇంక్రిమెంట్‌ను ఎస్‌పిపి స్కేలు IIB/ఎస్ఏపిపి స్కేలు IIBగాను పిలుస్తారు.

ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేళ్ళను, వాటి అర్హతలను ఒకసారి పరిశీలిద్దాం.

**స్పెషల్ గ్రేడ్ స్కేలు : (6 సం॥ స్కేలు)**

ఉద్యోగి ఒక పోస్టులో 6 సం॥ల సర్వీసు పూర్తిచేసిన పిదప వారికి ఈ స్కేలు మంజూరు చేయడం జరుగుతుంది. ఈ స్కేలు మంజూరు చేయాలంటే ఎలాంటి అదనపు అర్హతలు అవసరం లేదు. ఉద్యోగి ప్రస్తుతం పొందుతున్న స్కేలుకు తదుపరి స్కేలును 6 సం॥ల స్కేలుగా మంజూరు చేస్తారు.

**స్పెషల్ ప్రమోషన్ పోస్టు స్కేలు 1ఎ : (ఎస్‌పిపి 1ఎ – 12 సం॥ల స్కేలు)**

ఉద్యోగి ఒకే పోస్టులో 12 సం॥ల సర్వీసు పూర్తి చేసినచో వారికి ఎస్‌పిపి 1ఎ (12 సం॥ల స్కేలు) మంజూరు చేయ బడుతుంది. ఉద్యోగి ప్రస్తుతము పనిచేస్తున్న పోస్ట్‌కు పదోన్నతి పోస్టు ఏది అవుతుందో ఆ పోస్టు యొక్క స్కేలు మంజూరు చేస్తారు. ఈ స్కేలు పొందాలంటే తదుపరి ప్రమోషన్ పోస్టు అర్హతలు కలిగి ఉండాలి. నేరుగా నియామకం పొందిన స్కూల్ అసిస్టెంట్ 45 సం॥లు నిండితే శాఖాపరమైన పరీక్షల నుండి మినహాయింపు వర్తిస్తుంది.

**ఉదా -1 :** పంచాయితీరాజ్ / మున్సిపల్ పాఠశాలల్లో పని చేస్తున్న ఎస్‌జిటి ఉపాధ్యాయుడు తదుపరి పదోన్నతి పోస్టు ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయుడు కాబట్టి ఎలాంటి అదనపు అర్హతలు లేకుండానే 12 సం॥ల స్కేలు పొందుతారు.

**ఉదా -2 :** ఎస్‌జిటికి సమానమైన పోస్టులు (క్రాఫ్ట్ / డ్రాయింగ్ / పిఇటి)లు 12 సం॥ల స్కేలు పొం దాలంటే డిగ్రీ, బిఇడి / బిపిఇడి అర్హతలు కలిగి ఉండాలి. లేనట్లయి తే పిఏటి పాస్ కావాల్సి ఉంటుంది.

**ఉదా -3 :** ఎస్‌జిటి నుండి పదోన్నతి పొందిన స్కూల్ అసిస్టెంట్ 12 సం॥ల స్కేలు పొందాలంటే తప్పని సరిగా శాఖా పరమైన పరీక్షలు పాస్ కావాలి. ఎలాంటి మినహాయింపు వర్తించదు.

**ఉదా -4 :** నేరుగా నియామకం పొందిన స్కూల్ అసిస్టెంట్ 12 సం॥ స్కేలు పొందాలంటే శాఖా పరమైన పరీక్షలు ఉత్తీర్ణులు కావాలి లేదా 45 సం॥ల వయస్సు నిండి ఉండాలి.

**ఉదా -5 :** ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేయుచున్న ఉపాధ్యాయుడు ఆ కేడర్‌లో 12 సం॥ల స్కేలు పొందాలంటే డిగ్రీ, బిఇడి, శాఖా పరమైన పరీక్షలలో ఉత్తీర్ణత పొంది వుండాలి.

**స్పెషల్ అడ్‌హాక్ ప్రమోషన్ పోస్టు స్కేలు 1ఎ : (ఎస్ఏపిపి 1ఎ)**

సర్వీసు నిబంధనల ప్రకారం ప్రమోషన్ ఛానల్ లేని వారికి 12 సం॥ల ఇంక్రిమెంటల్ సర్వీసు పూర్తి చేసిన యెడల ఈ స్కేలు మంజూరు చేయబడుతుంది. దీనికి ప్రత్యేకమైన అర్హతలు అవసరం లేదు. 6 సం॥ల స్కేలుకు తదుపరి స్కేలు ఎస్ఏపిపి 1ఎగా మంజూరు చేయబడు తుంది.

**ఉదా -1 :** ఒక ఎయిడెడ్ పాఠశాలలో ఎస్‌జిటిగా పని చేస్తున్న ఉపాధ్యాయుడు 12 సం॥ల స్కేలు పొందాలంటే డిగ్రీ, బిఇడి అర్హతలు కలిగి వుండాలి. కాని ఆ మేనేజ్‌మెంట్‌లో, ఆ జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ పోస్టు లేకపోతే అదనపు అర్హతలు లేకుండానే ఎస్ఏపిపి 1ఎ స్కేలు మంజూరు చేస్తారు.

**ఉదా -2 :** ఎయిడెడ్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు 12 సం॥ల స్కేలు పొందాలంటే డిగ్రీ బిఇడి హెచ్ఎం అకౌంట్ టెస్ట్ పాస్‌కావాలి. కాని ఆ జిల్లాలో, ఆ మేనేజ్ మెంట్‌లో ఉన్నత పాఠశాల హెచ్ఎం పోస్ట్ లేకపోతే అదనపు అర్హతలతో సంబంధం లేకుండా ఎస్ఏపిపి 1ఎ స్కేలు మంజూరు చేస్తారు.

**స్పెషల్ ప్రమోషన్ పోస్టు స్కేలు 1బి : (ఎస్‌పిపి 1బి – 18 సం॥ల ఇంక్రిమెంట్)**

12 సం॥ స్కేలు పొందుతూ 18 సం॥ల ఇంక్రిమెంట్ సర్వీస్ ఆ కేడర్‌లో పూర్తి చేసిన ఉద్యోగికి అదే స్కేలులో ఒక ఇంక్రిమెంట్ మంజూరు చేయబడుతుంది. దీనికి ఎలాంటి అదనపు అర్హతలు అవసరం లేదు. నార్మల్ ఇంక్రిమెంట్ కొనసాగుతుంది.

**స్పెషల్ ప్రమోషన్ పోస్టు స్కేలు 1బి : (ఎస్ఏపిపి 1బి)**

సర్వీసు నిబంధనల ప్రకారము తదుపరి ప్రమోషన్ ఛానల్ లేని వారికి 12 సం॥ల ఇంక్రిమెంటల్ సర్వీస్ పూర్తి చేసిన తదుపరి ఎస్ఏపిపి 1ఎ మంజూరు చేయబడుతుందని పైన పేర్కొనటం జరిగింది. వారికి 18 సం॥ల ఇంక్రిమెంటల్ సర్వీస్ పూర్తి అయిన తదుపరి అదే స్కేలులో ఒక ఇంక్రిమెంట్ ఇవ్వబడుతుంది.

**స్పెషల్ ప్రమోషన్ పోస్టు స్కేలు IIA : (ఎస్‌పిపి స్కేలు IIA – 24 సం॥ల స్కేలు)**

ఈ స్కేలును గతంలో ఎస్‌పిపి స్కేలు II అనేవారు. ఈ పిఆర్‌సిలో దీనిని ఎస్‌పిపి IIA స్కేలుగా మార్చారు. ఉద్యోగి ఒకే పోస్టులో 24 సం॥ల ఇంక్రిమెంటల్ సర్వీసు పూర్తి చేసినచో రెండవ ప్రమోషన్ పోస్టు యొక్క స్కేలు ఎస్‌పిపి IIA స్కేలుగా మంజూరు చేస్తారు. ఈ స్కేలు పొందుటకు రెండవ ప్రమోషన్ పోస్టుయొక్క అర్హతలు కలిగి ఉండవలెను. మరియు ప్రమోషన్ ఛానల్‌లో ఆ పోస్టు ఉండవలెను.

**ఉదా -1 :** ఎస్‌జిటి / పిఇటి / డ్రాయింగ్ / క్రాఫ్ట్ తదితరులకు 24 సం॥ల స్కేలుగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని స్కేలు మంజూరు చేస్తారు. వీరికి డిగ్రీ, బిఇడి, శాఖా పరమైన పరీక్షల ఉత్తీర్ణత పొంది ఉండవలెను.

**ఉదా -2 :** స్కూల్ అసిస్టెంట్‌లకు ఉప విద్యాశాఖాధికారి పోస్టు స్కేలు ఇవ్వబడుతుంది. డిగ్రీ, బిఇడి, శాఖాపరమైన పరీక్షల ఉత్తీర్ణత పొంది ఉండవలెను.

**స్పెషల్ అడ్‌హాక్ ప్రమోషన్ పోస్టు స్కేలు IIA : (ఎస్ఏపిపి స్కేలు IIA – 24 సం॥ల స్కేలు)**

సర్వీసు నిబంధనల ప్రకారము రెండవ పోస్టుకు ప్రమోషన్ ఛానల్ లేనప్పుడు ఈ స్కేలు మంజూరు చేయబడుతుంది. ఉద్యోగి అప్పటిదాకా పొందుతున్న స్కేలుకు తదుపరి స్కేలుగా ఈ స్కేలు మంజూరు చేస్తారు. ఎలాంటి అదనపు అర్హతలు అవసరం లేదు.

**ఉదా :** ఎయిడెడ్ పాఠశాలలో పనిచేస్తున్న ఎస్‌జిటికి, ఆ మేనేజ్‌మెంట్ లో ఆ జిల్లాలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని పోస్టు లేనట్లయితే ఈ స్కేలు మంజూరు చేయబడుతుంది. అదే విధంగా ఎయిడెడ్ పాఠశాలల్లోని స్కూల్ అసిస్టెంట్‌కి కూడా ఈ స్కేలు మంజూరు చేయబడుతుంది.

**స్పెషల్ ప్రమోషన్ పోస్టు స్కేలు IIB : (ఎస్ఏపిపి స్కేలు IIB – 30 సం॥ల ఇంక్రిమెంట్)**

ఈ పిఆర్‌సిలో ఎస్‌పిపి IIBని నూతనంగా ప్రవేశపెట్టారు. ఒక కేడర్‌లో 30 సం॥ల ఇంక్రిమెంట్ సర్వీసు పూర్తిచేసిన ఉద్యోగికి 24 సం॥ల స్కేలు పొంది ఉంటే అదే స్కేలులో 30 సం॥లు నిండిన పిదప ఒక ఇంక్రిమెంట్ మంజూరు చేయబడుతుంది. దీని కొరకు ప్రత్యేక అర్హతలు ఏమీ అవసరం లేదు.

**వేతన స్థిరీకరణ :**

6/12/24 సం॥ల స్కేలులో వేతనం ఎఫ్ఆర్ 22a(i) ప్రకారం మంజూరు చేయబడుతుంది. ఇంక్రిమెంట్ తేదీనాడు ఎఫ్ఆర్ 31(2) ప్రకారం వేతన పున:స్థిరీకరణ చేయబడుతుంది. 18/30 సం॥ల ఇంక్రిమెంట్ పొందిన తదుపరి నార్మల్ ఇంక్రిమెంట్ కొనసాగుతుంది.

### 11వ పిఆర్‌సి ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేళ్ళు

| కేడర్ | తగ్గిన స్కేలు | ఎఏఎస్ | | |
|---|---|---|---|---|
| | | 6 సం॥ | 12 సం॥ | 24 సం॥ |
| ఎస్‌జిటి తత్సమాన | 32670-101970 | 34580-107210 | 44570-127480 | 54060-140540 |
| | | | 35570-109910 | 45830-130580 |
| ఎస్ఎ | 44570-127480 | 45830-130580 | 54060-140540 | 61960-151370 |
| | | | 48440-137220 | 57100-147760 |
| ప్రధానోపాధ్యాయుడు | 54060-140540 | 57100-147760 | 61960-151370 | 70850-158880 |
| | | | | 65360-154980 |

**గమనిక :** 24 సం॥ల స్కేలు పొందిన పిదప పదోన్నతి లభిస్తే పై కేడర్‌లో ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ వర్తించదు.

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

**"ఐక్యఉపాధ్యాయ"** కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపి స్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండటం వలన ప్రచురించడం ఇబ్బంది గా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు. **- సంపాదకవర్గం**


## ఫారం IV ఐక్యఉపాధ్యాయ

**యాజమాన్యం, తదితర వివరాలు స్టేట్‌మెంట్**

ప్రచురణ స్థలం : విజయవాడ
ప్రచురణ కాలం : మాస పత్రిక
ముద్రాపకుని పేరు : **కె.ఎస్.ఎస్.ప్రసాద్**
జాతీయత : భారతీయుడు
చిరునామా : 27-31-11, చెన్నుపాటి భవన్
పాలపర్తివారి వీధి
రాఘవయ్యపార్క్ దగ్గర,గవర్నర్‌పేట
విజయవాడ-520002
ప్రచురణకర్త : **కె.ఎస్.ఎస్.ప్రసాద్**
జాతీయత : భారతీయుడు
చిరునామా : పైన తెలిపినదే
సంపాదకుడు : **పి.బాబురెడ్డి**
చిరునామా : పైన తెలిపినదే
యాజమాన్యం : పత్రిక ఆస్తులన్నీ ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీకి చెందినవి.

**కె.ఎస్.ఎస్.ప్రసాద్** అను నేను పైన ప్రకటించిన వివరములు యదార్థములని పేర్కొనుచున్నాను.

(సం॥) **కె.ఎస్.ఎస్.ప్రసాద్**
ప్రచురణకర్త

# వేసవిలో ఏమి చేయాలి



సి.వి.కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

వేసవి సెలవులు ఇచ్చారంటే పిల్లలకు పండగవచ్చినట్లే. బడి నుండి చదువుల నుండి విముక్తి లభించడంతో పిల్లలు ఊపిరి పీల్చు కొంటారు. కాని పెద్దలకు టెన్షన్ మొదలవుతుంది. పిల్లల్ని కంట్రోల్ చేయలేక సతమతమవుతూ ఉంటారు. పిల్లలకు కూడా నాల్గు రోజులు సరదాగానే ఉంటుంది. తర్వాత ఏమి చేయాలో తోచక ఇబ్బంది పడుతూ ఉంటారు. బోర్ కొడుతున్నది అంటూ ఉంటారు. పెద్దవాళ్లేమో ఇదే అదనుగా చదువుకోమని పిల్లల్ని భయపెడుతుం టారు. వీలైతే ప్రైవేట్ క్లాసులకు పంపిస్తూ ఉంటారు.

పిల్లలు సెలవుల్లో ఏమి చేస్తే మంచిది? వారి భవిష్యత్తుకు ఎలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయి? ఎలాంటి వాటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి? ఈ విషయాల గురించి శాస్త్రీయంగా ఆలోచిద్దాం.

**కొత్త ప్రదేశాల సందర్శన :**

పట్టణవాసపు పిల్లలైతే పల్లెటూళ్ళకు వెళ్ళాలి. పల్లెటూరి పిల్లలైతే పట్టణాలకు లేదా మరో దూరప్రాంతపు పల్లెటూరికి వెళ్ళాలి. బంధువుల ఇండ్లకైతే ఇబ్బంది లేదు. విహార యాత్రకైతే జాగ్రత్తలు తీసుకోవాలి.

మానవ జాతి ఆనందం అభివృద్ధి ఇచ్చిపుచ్చుకోవడంలోనే వుంది. ఒక చోటనుండి మరో చోటికి వలసలు వెళ్లడంలోనే ఉంది. పిల్లలు కొత్త ప్రదేశాలు చూడాలి. కొత్త వ్యక్తులతో పరిచయాలు స్నేహాలు వారి ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడతాయి. తగ్గిపోతున్న బంధుత్వాలను మానవ సంబంధాలను నిలబెట్టుకోవాలి.

కాబట్టి వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు వెళ్లడం కొత్త వ్యక్తులతో పరిచయాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి.

**క్రీడలు :**

క్రీడలు రెండు రకాలు. శారీక క్రీడలు, మేధో క్రీడలు. శారీరక క్రీడలకు మొదటి ప్రాధాన్యతనివ్వాలి. అయితే వేసవి ఎండల కారణంగా మేధో క్రీడలకు ప్రస్తుతం మొదటి ప్రాధాన్యతనివ్వాలి. ఈ మేధో క్రీడలతోపాటు మరుగునపడిపోతున్న మన సాంప్రదాయ ఆటలను పరిచయం చేయడం అవసరం.

ఆటల్లో దేనినీ తక్కువ చేసి చూడకూడదు. పేదవారి ఆటలు ధనవంతుల ఆటలు అనే తేడాలు ఉండవు.

ఆటలు మానసిక వత్తిడిని తగ్గిస్తాయి. మనస్సుకు ఆహ్లాదాన్ని కల్గిస్తాయి. ఆలోచించే ఆటలు పిల్లల్లో సృజనాత్మక శక్తికి దోహదం చేస్తాయి. ఆలోచించే ఆడే ఆటలు పాఠాల ను అర్థం చేసుకొనే శక్తిని పెంపొందింప జేస్తాయి.

**కరోనా కాలంలో జరిగిన నష్టం పూడ్చండి**

షుమారు రెండు సంవత్సరాలు పిల్లల చదువులు అస్తవ్యస్త మయ్యాయి. ముఖ్యంగా 7వ తరగతి లోపు పిల్లలకు ఆన్ లైన్ క్లాసులు ఎక్కువగా ఉపయోగపడలేదు ఎందుకంటే భాషా గణితాల్లో బేసిక్స్ తెలిసి ఉంటేనే సాధ్యం. ఈ వేసవి శలవుల్లో ఒక గంట సమయాన్ని ఇందుకు కేటాయించండి. ముఖ్యంగా వేగంగా చదవడం. అలవాటు చేయండి. చదువుల్లో వేగంగా చదివే నైపుణ్యం చాలా అవసరం.

**ఆర్ట్స్, క్రాఫ్ట్ :**

చిత్రలేఖనం, సంగీతం, నృత్యం, కవిత్వం శిల్పంవంటి లలిత కళలతోపాటు చేతితో చేసే వివిధ రకాల పనులు – బొమ్మలు చేయడం, పేపర్ కటింగ్ వంటివి పిల్లల నైపుణ్య శక్తికి సృజనాత్మక శక్తికి దోహదం చేస్తాయి. స్విమ్మింగ్ కూడా నేర్పించ వచ్చు.

**వేసవి శిబిరాలు :**

స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థలు వేసవి శిబిరాలు నిర్వహిస్తూ ఉంటాయి. ఇందులో పిల్లల్ని పాల్గొనేటట్లు చేయండి. ఇక్కడ కూడా బడిలో పాఠాల్లా నిర్బంధం ఉంటుందేమో గమనించండి. పిల్లల్ని ప్రతిదీ చేయాలని నిర్బంధించకూడదు. ఎవరెవరు ఏమి చేస్తున్నారో గమనించడం కూడా నేర్చుకోవడంలో ఒక భాగమే.

**పూర్తి స్వేచ్ఛనివ్వడం :**

పిల్లలు ఏనాటికైనా తమ స్వంత కాళ్లమీద నిలబడాలి. స్వయంగా ఆలోచించడం స్వయంగా నిర్ణయాలు చేయడం. కార్యక్రమాలు నిర్వహించడం, వచ్చిన ఫలితాలకు బాధ్యత వహించడం అనుభవ పూర్వకంగా నేర్చుకోవడానికి ఉపయోగపడతాయి.

అందువల్ల సెలవుల్లో తన స్నేహితులతో కలిసి, ఇరుగుపొరుగు పిల్లలతో కలిసి ఏమేమి చేయదలుచుకొంటారో వారినే చేయనీయండి. ఒక కన్నువారిపై వేసి గమనిస్తూ ఉండాలి.

**గ్రంథ పఠనం :**

కొంతమంది పిల్లలకు పుస్తకాలు చదివే అలవాటు ఉండవచ్చు. ఎవ్వరితో కలవకుండా కథల పుస్తకాలు, నవలు చదువుతూ వుండ వచ్చు. ఏకాంతంగా వారు ఈ ప్రపంచంలో అనుసంధానమై వున్నారని గ్రహించండి. అది ఒంటరితనం కాదు. వారిపాటికి వారిని వది లేయండి. మీ దృష్టిలో ఏమైనా మంచి పుస్తకాలు ఉంటే పరిచయం చేయండి. అంతేగాని ఇలాంటివి చదవకూడదు అని వ్యతిరేకించ కండి.

**టీ.వీ., ఇంటర్నెట్, సెల్ :**

వీటి విషయంలో తప్పనిసరిగా తల్లిదండ్రులు జాగ్రత్తపడాలి. రోజుకు రెండు గంటలకంటే ఎక్కువ ఉపయోగించకుండా జాగ్రత్త పడండి.

ముఖ్యంగా పిల్లలతో మీరు గడపండి. పిల్లలకిష్టమని స్వీట్లు, రకరకాల పిండి పదార్థాలు చేసిపెట్టి వారి ఆరోగ్యానికి హాని చేయకండి. బజారుకు తీసుకెళ్లి ఐసుక్రీములు, పిజ్జాలు, బర్గర్లు తినిపించి కూల్‌డ్రింక్‌లు తాగించి పిల్లల్ని చెడగొట్టకండి.

ముఖ్యంగా భోజనం చేసేటప్పుడు టీ.వి. చూడకుండా వాళ్ళ చేతులతో వాళ్లని తిననీయండి .

పిల్లలు తప్పులు చేస్తూ ఉంటారు. నిరంతరం వాటిని ఎత్తి చూపకండి. ఆ తప్పులన్నీ నేర్చుకోవడంలో ఒక భాగమని అర్థం చేసుకోండి.




# 2020 జాతీయ విద్యా విధానం సిపిఎస్ రద్దు ప్రధానాంశాలుగా

# STFI 8వ జాతీయ మహాసభలు

2000 ఆగష్టు 11-13 తేదీలలో కలకత్తా వేదికగా మొదటి ఎస్‌టిఎఫ్ఐ మహాసభ జరిగినది. నాటి నుండి నేటి వరకు 7 మహాసభలలో విద్యారంగ కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా, విద్య ప్రభుత్వ బాధ్యతగా స్వీకరించాలని డిమాండ్ చేస్తూ కార్యాచరణ రూపొందించుకొని, బహుముఖ కార్యక్రమాలకు ఎస్‌టిఎఫ్ఐ పిలుపునిచ్చింది.

విద్యమ ఉమ్మడి జాబితాలో వున్నా ఆచరణలో కేంద్రం విద్యారంగంలో కేంద్రీకరణ విధానాలను అవలంభిస్తూ కొన్ని వర్గాలకే చదువు అందించే ప్రక్రియ వేగవంతం చేసాక ఎస్‌టిఎఫ్ఐ పాత్ర మరింత పెరిగింది. ఏకపక్షంగా విద్యారంగంలో మార్పులు చేస్తూ, చరిత్ర పాఠ్యంశాలను కుదిస్తూ, వాస్తవ చరిత్రను నేటి తరానికి దూరం చేసే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చేస్తుంది. శాస్త్రీయత, లౌకికత్వం, సమానత్వం, భిన్నత్వంలో ఏకత్వం, ప్రజాస్వామ్యం, లింగ సమానత్వం ప్రాతిపదికన నిర్మించుకొన్న భారత దేశ పునాదులను అశాస్త్రీయ భావాలతో, అభూతకల్పనల చరిత్రను ముందుకు తెస్తూ విద్యారంగంలో కలుషిత వాతావరణాన్ని చొప్పించే నేటి పరిస్థితులలో జరుగుతున్న ఎస్‌టిఎఫ్ఐ 8వ జాతీయ మహాసభలకు అత్యంత ప్రాధాన్యత వున్నది.



**ఎన్.వెంకటేశ్వర్లు**
యుటీయఫ్ రాష్ట్ర అధ్యక్షులు

3వ మహాసభ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైదారాబాద్‌లో 2005 డిసెంబర్ 17-18 తేదీలలో జరిగింది. ప్రస్తుతం 8వ మహాసభ విజయవాడ కేంద్రంలో 2022 మే 20-22 తేదీలలో జరగనుంది. గడచిన 2 సం॥ల కాలంలో కరోనా విలయతాండవంలో లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారు. అలాగే లక్షలమందికి ఉపాధి కోల్పోయారు. ప్రజల ప్రాణాలను రక్షించాల్సిన ప్రభుత్వం కార్పొరేట్ వైద్యానికి వదిలివేసింది. కనీసం వలస కార్మికుల ఆకలిని సైతం పట్టించుకోలేదు. ఈ కాలంలో విద్యకు దూరమై లక్షలమంది బాల బాలికలు కార్మికులుగా మారిపోయారు. ఎన్ఇపి-2020లో 2 కోట్ల మంది బాల బాలికలు బడిబయట వున్నారని సాక్షాత్తు ప్రభుత్వమే చెప్పింది.

### 8వ మహాసభ - కార్యక్రమాలు - తీర్మానాలు

మే 20వ తేదీ సామాజిక అంశాలపై జస్టిస్ కె.చంద్రు ప్రారంభ ఉపన్యాసంతో మహాసభలు ప్రారంభమవుతాయి. దేశవ్యాపితంగా వున్న 30 ఉపాధ్యాయ సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తూ 800మంది పైగా ప్రతినిధులు హాజరవుతారు. 3 జనరల్ సెమినార్‌లు, 8 ప్రత్యేక డిబేట్స్ ఈ మహాసభలలో నిర్వహిస్తారు.

ఆర్థిక సంస్కరణలు - ప్రైవేటీకరణ, సామాజిక న్యాయం, మహిళలపై వివక్ష, మతతత్వ ఉగ్రవాదం పర్యవసానాలు, సిపిఎస్ రద్దు, ఎన్ఇపి -2020 అంశాలపై ప్రత్యేక సదస్సులు ప్రముఖ ఆర్థిక సామాజిక వేత్తలతో నిర్వహిస్తున్నారు.

సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్‌ని అమలు చేయాలని, ఎన్ఇపి-2020 కి వ్యతిరేకంగా కార్యాచరణ; అన్ని విద్యా సంస్థలలో ఖాళీగా వున్న బోధన, బోధనేతర పోస్టులను భర్తీ చేయాలని, మాతతృత్వ శక్తులను వంటరిచేసే చర్యలను బలపర్చాలని సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని, మహిళలపై దాడులను వివక్షతను రూపుమాపాలని; ఆదాయపు పన్ను స్లాబ్ రేట్లు పెంచాలని; సమస్యలు పరిష్కరించాలని, మధ్యాహ్న భోజన రేట్లు పెంచాలని తదితర అంశాలపై సదస్సులు భవిష్యత్ కార్యాచరణపై చర్యలు వుంటాయి.

20వ తేదీ ప్రారంభ సభకు మన రాష్ట్రం నుండి 1500మంది ఉపాధ్యాయులు హాజరు కావాలి. అలాగే 21వ తేదీ సాయంత్రం మహిళా సదస్సుకి 500మంది మహిళా ఉపాధ్యాయులు హాజరు కావాలి.

ఏపియుటియఫ్ ఎంతో ప్రతిష్ఠాత్మాకంగా నిర్వహిస్తున్న 8వ జాతీయ మహాసభలను విజయవంతం చేయడంలో అందరి ఉపాధ్యాయుల భాగస్వామ్యం అవసరం. ఆర్థిక, హార్థిక సహకారాన్ని అందించండి. భవిష్యత్‌లో ఎస్‌టిఎఫ్ఐ చేసే పోరాటాలలో భాగస్వామ్యంకండి. విద్య ప్రభుత్వ బాధ్యతగా భావించేటట్లు, సామాజిక భద్రతను కల్పించే ఓపిఎస్ విధానం సాధించడానికి జరిగే ప్రతి కార్యక్రమంలో పాల్గొనడం, పోరాటాలకు సిద్ధం కావాలని ఎస్‌టిఎఫ్ఐ 8వ మహాసభ ఇచ్చే పిలుపుని విజయవంతం చేయడానికి సిద్ధంగా వుండాలని ఏపియుటియఫ్ రాష్ట్ర కమిటీ కోరుతుంది.

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ : **టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు**
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్
Mail ID : **ikyopadhyaya1975@gmail.com**

**ప్రశ్న** : వేసవి సెలవులకు ముందు గాని, తరువాత గాని ఒకరోజు పాఠశాలకు హాజరైతే సరిపోతుందా? రెండు రోజులు తప్పనిసరిగా హాజరు కావాలా? ఏ సెలవు పెట్టుకోవచ్చు?

**– ఎస్.నాగేంద్ర, అనంతపురం**

**జవాబు : ఆంధ్రప్రదేశ్ సెలవు నిబంధనలు 1933నందలి రూల్ నెంబర్ 12 మరియు 22ఎ ప్రకారము మరియు పాఠశాల విద్యా కమీషనర్ గారి ఉత్తర్వులు ఎల్.డిస్. నం. 1933/జి3/83; తేదీ. 30.03.1984 ప్రకారం వేసవి సెలవుల తో కలిపి అర్థ జీతపు సెలవు/సంపాదిత సెలవు/ మదింపు సెలవు/ జీతనష్టపు సెలవులలో ఏదో ఒకటి పెట్టు కోవచ్చు. కావున వేసవి సెలవులకు ముందు రోజు గానీ, పునఃప్రారంభం రోజు గానీ ఒకరోజు హాజరైతే సరిపోతుంది.**

**ప్రశ్న** : సర్వీసు వెరిఫికేషన్ ఉద్యోగుల సేవా పుస్తకంలో ఏప్రిల్ మాసంలో వేయాలని కొందరు, ఎప్పుడైనా పర్వాలేదని కొందరు అంటున్నారు. ఏది వాస్తవం? ఎప్పుడు నమోదు చేయాలి?

**– పి.నాంచారయ్య, శ్రీకాకుళం**

**జవాబు : సర్వీస్ వెరిఫికేషన్ ఏప్రిల్ మాసం లోనే తప్పనిసరిగా నమోదు చేయాలి. ఆంధ్ర ప్రదేశ్ ఫండమెంటల్ రూల్స్ మరియు సబ్సిడరీ రూల్స్ నందలి అనగ్జర్–II పార్ట్–III నందు మరియు ఆర్థికశాఖ ఉత్తర్వులు సర్క్యులర్ మెమో నెం. 8388/ 515/ ఎఫ్ఆర్– II /2011-1, తేదీ 20-01-2012 నందు** The Service books and rolls in each office should be taken up for verification in APRIL of every year **అని పేర్కొనడం జరిగింది. ఈ విషయాన్ని ఆంధ్ర ప్రదేశ్ ఫైనాన్షియల్ కోడ్ వాల్యూం–1 నందలి ఆర్టికల్ 325 ప్రకారం మే నెల జీతాల బిల్లు లు వేసే సందర్భంలో డిడివోలు సర్టిఫికెట్ జతపరచ వలసి ఉంటుంది.**

**ప్రశ్న** : ఇరువురు ఉద్యోగులు ఆఫీస్ సబార్డినేట్ గా 7 సం.లు సర్వీస్ చేసి తదుపరి పదోన్నతి పొంది ఒకరు రికార్డ్ అసిస్టెంట్‌గా మరొకరు ల్యాబ్ అసిస్టెంట్ గా చేరారు. పదోన్నతి పోస్టులో 5 సం. లు సర్వీస్ నిండిన తరువాత ఆఫీస్ సబార్డినేట్ సర్వీస్ తో కలిపి 12సం॥లు సర్వీసు పూర్తయినందున పన్నెండు సంవత్సరముల స్కేల్ కొరకు ప్రతిపాదనలు పంపగా రికార్డ్ అసిస్టెంట్ కు మాత్రమే స్కేల్ మంజూరు చేస్తూ, ల్యాబ్ అసిస్టెంట్ గా చేరినవారికి నిరాకరించారు. సమంజసమేనా?

**– బి.కె.నాయుడు, చిత్తూరు**

**జవాబు : సమంజసమే. ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మెమో నెం. 1417876/ ఇఎస్‌టిటి.IV/ఎ1/2021 తేదీ 6-10-2021 ప్రకారము ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్‌కు ఆఫీస్ సబార్డినేట్ మరియు రికార్డు అసిస్టెంట్ / రోనియో ఆపరేటర్ సర్వీసులను కలిపి లెక్కిస్తారు. ఆఫీస్ సబార్డినేట్ మరియు ల్యాబ్/ లైబ్రరీ అసిస్టెంట్ సర్వీసులను కలిపి లెక్కించరు. అయితే పదోన్నతికి కలిపి లెక్కిస్తారు.**

**ప్రశ్న** : ఇటీవల పెంపుదల చేసిన చైల్డ్ కేర్ లీవ్ జీవో వచ్చిన తరువాత జన్మించిన పిల్లలకే వర్తిస్తుందని అంటున్నారు వాస్తవమేనా?

**– పి.కమల, అమలాపురం**

**జవాబు : అది వాస్తవం కాదు. చైల్డ్ కేర్ లీవ్ పెంపుదల చేస్తూ ఇచ్చిన జీఓ లో అలా అని ఏమీ లేదు.**

**ప్రశ్న** : వేసవి సెలవులలో విదేశాలకు వెళ్ళి నా అనుమతి తీసుకోవాల్సిందేనా?

**– బి.ఎస్.సంధ్య, నెల్లూరు**

**జవాబు : అవును. సెలవులైనా, పని దినాలైనా, విదేశాలకు వెళ్లాలంటే తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి.**

**ప్రశ్న** : పెరిగిన గ్రాట్యుటీ 1-4-2020 నుండి రిటైరయిన వారికి వర్తింప చేసే అవకాశం ఉందా?

**– కె.సూర్యనారాయణ, రిటైర్డ్ టీచర్**

**జవాబు : దీనిపై ప్రభుత్వానికి ఇప్పటికే ప్రాతినిధ్యం చేయటం జరిగింది. యు.టి.ఎఫ్ పక్షాన న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించటం జరిగింది. సానుకూల ఉత్తర్వులు వస్తాయని ఆశిద్దాం.**

**ప్రశ్న** : సిపిఎస్ స్థానంలో జిపిఎస్ ఇస్తామని ప్రభుత్వం చెబుతోంది కదా! దీని వలన వచ్చే లాభం ఏంటి?

**– సిహెచ్.సత్యప్రసాద్, కడప**

**జవాబు : జిపిఎస్ వలన అదనంగా ఒనగూరే దేమిలేదు. అయినా ఇది లాభనష్టాల సమస్య కాదు. సిపిఎస్ ఉద్యోగుల జీవన్మరణ సమస్య. సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్. అమలు చేయడం మినహా ప్రత్యామ్నాయ విధానాలకు యుటిఎఫ్ గా అంగీకరించేది లేదని ఇప్పటికే తెలియజేసాం.**

# శ్రీలంక ఆర్థిక సంక్షోభం మూల కారణం



శ్రీలంక లో బద్దలైన ఆర్థిక సంక్షోభం గురించి ఇప్పటికే చాలా సమాచారం వెలుగులోకి వచ్చింది. విదేశీ రుణం భారీగా పేరుకు పోవడం, వ్యాట్‌లో హెచ్చు మోతాదులో ఇచ్చిన రాయితీల ఫలితంగా ప్రభుత్వ ఆదాయం పడిపోయి ద్రవ్య లోటు పెరిగిపోవడం, దేశీయంగా చేయవలసిన ఖర్చు నిమిత్తం కూడా విదేశీ రుణం తీసుకోవడం, కరోనా మహమ్మారి కారణంగా పర్యాటక రంగం దెబ్బ తినిపోయి, దాని వలన విదేశీ మారక ద్రవ్యం రాబడి పడిపోవడం, శ్రీలంక కరెన్సీ మారకపు రేటు పతనం కావడం, అందువలన ప్రవాసులుగా ఉన్న శ్రీలంక ప్రజలు అధికారికంగా తమ సంపాదనను స్వదేశానికి పంపే బదులు అనధికారిక మార్గాలను ఎంచుకోవడం, విదేశీ మారకపు నిల్వలు పూర్తిగా అడుగంటిపోవడం, విదేశీ మారకద్రవ్యాన్ని పొదుపు చేయడం కోసం శ్రీలంక ప్రభుత్వం రసాయన ఎరువుల దిగుమతులను భారీగా తగ్గించడం, దాని ఫలితంగా ఆహారధాన్యాల ఉత్పత్తి పడి పోవడం – ఇవన్నీ అందరికీ తెలిసిన విషయాలే.

ఒకానొకప్పుడు "ఆదర్శవంతమైన" సంక్షేమ రాజ్య నమూనాగా శ్రీలంక గురించి చెప్పుకునేది కాస్తా పోయి, ఇప్పుడా దేశం దక్షిణాసియా "రోగిష్టి"గా దిగజారిపోయింది. ఆ దేశపు పరిస్థితి ఇలా తారుమారవ డానికి బాధ్యత ఎవరిదన్న ప్రశ్నకు సమాధానం విషయంలో మాత్రం ఇంకా ఏకాభిప్రాయం లేదు. ఈ పతనానికి రాజపక్స ప్రభుత్వం బాధ్యత వహించాల్సిం దేనని అందరూ అంగీకరిస్తారు. కాని ఆ ప్రభుత్వం చేసిన తప్పేమిటన్న విషయంలో మాత్రం చాలా భిన్నాభిప్రాయాలు ఉన్నాయి.



ప్రభాత్ పట్నాయక్

చైనా దేశంతో ఆర్థిక సంబంధాలు బలంగా పెంచుకుంటున్నందు వల్లనే శ్రీలంక కు ఈ పరిస్థితి దాపురించిందని అమెరికన్ ప్రభుత్వమూ, దాని తరపున ప్రచ్ఛన్న యుద్ధం చేస్తున్న వీరులు ఆరోపిస్తున్నారు (రాబోయే రోజుల్లో ఈ వాదనలు మరింత గట్టిగా వినవస్తాయి). శ్రీలంక విదేశీ రుణం భారీగా పెరిగిపోతున్నా నిమ్మకు నీరెత్తినట్టు అక్కడి ప్రభుత్వం బాధ్యతా రహితంగా వ్యవహరించడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడింది అని మరికొందరు విమర్శిస్తున్నారు. భారత దేశంలోని కొంతమంది వ్యాఖ్యాతలు మన దేశంలోని కొన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా శ్రీలంక ప్రభుత్వం బాటలోనే నడుస్తున్నాయని, పద్ధతులను మార్చుకోకపోతే ఆ రాష్ట్రాల్లో కూడా పరిస్థితులు అదుపు తప్పిపోతాయని హెచ్చరిస్తున్నారు.

శ్రీలంకలో సంక్షోభం ఈ విధంగా బద్దలవడం వెనుక నయా ఉదారవాదం పోషించిన పాత్రను ఈ వ్యాఖ్యాతలందరూ విస్మరిస్తున్నారు. నయా ఉదారవాదం గురించి ఓ మంత్రం మాదిరిగా మళ్ళీ మళ్ళీ చెప్పడం ఇక్కడ నా ఉద్దేశ్యం కాదు. మంచి సానుకూల పరిస్థితుల్లో సైతం నయా ఉదారవాదం కారణంగా కార్మికవర్గం పేదరికంలోకి జారిపోతూ వుంటుంది. ఉత్పత్తి అయిన మిగులులో ఎక్కువ వాటా పెట్టుబడిదారులకు పోవడం వలన ఆర్థిక వ్యవస్థలో అన్ని రకాల ఇబ్బందులూ తలెత్తుతాయి. దాని ప్రభావం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మీద కూడా పడుతుంది. వీటికి తోడు చిన్న సైజు ఆర్థిక వ్యవస్థలు ఉన్న చోట్ల లిప్తపాటు కాలంలో పరిస్థితులు తల్లకిందులౌతాయి. ఇది నయా ఉదారవాదం పుణ్యమా అని తగులుకునే అదనపు సంక్షోభం. వ్యవస్థీకృత సంక్షోభాలకు (కొనుగోలుశక్తి పడిపోవడం, ఉత్పత్తి మందగించడం, నిరుద్యోగం వంటివి) తోడు ఇది అదనంగా వస్తుంది. అయితే ఇది ప్రపంచం మొత్తం మీద వచ్చే పరిణామం కాదు. విస్తారమైన ప్రాంతా లలోనూ ఇటువంటిది సంభవించదు. కొన్ని దేశాలు మాత్రమే ప్రత్యేకంగా ఇందులో ఇరుక్కుంటాయి. ఈ తరహా 'అదనపు సంక్షోభం' ప్రత్యేక లక్షణం ఏమంటే అందులో ఇరుక్కుపోయిన తర్వాత గాని ఆ దేశానికి జ్ఞానోదయం కలగదు.

గ్రీస్ దేశంలో ఇటువంటి 'అదనపు సంక్షోభమే' ఏర్పడింది. ఆ దేశంలో కూడా విదేశీ రుణం భారీగా పెరిగిపోతూవచ్చింది. అయితే ఆ భారాన్ని తట్టుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని వాళ్ళు ఊహించలేదు. చివరికి ఆ దేశ ఆర్థిక వ్యవస్థ చేయి దాటిపోయే పరిస్థితి నుండి తప్పించుకోవాలంటే రుణమాఫీ చేయడం ఒక్కటే మార్గం అన్న స్థితి ఏర్పడింది.

ఈ 'అదనపు సంక్షోభం' అనేది అనుకోకుండా, యాదృచ్ఛికంగా సంభవించేది కాదు. నయా ఉదారవాద వ్యవస్థతో సన్నిహితంగా పెనవేసుకుపోయి, దానితో సజీవంగా సంబంధం కలిగివుండే ధోరణి ఇది. ఎంత మొత్తంలో విదేశీ రుణం తీసుకుంటే అది మోయలేని భారం అవుతుం దో ముందుగా తెలుసుకునే అవకాశం లేదు. ఉన్నట్టుండి సంక్షోభంలో పడ్డప్పుడే అది తెలుస్తుంది.

అయితే కొంతమంది ఈ సంక్షోభం వచ్చిపడుతుందని తాము ముందే ఊహించ గలిగామని అంటారు. కాని ఒక ప్రభుత్వం సంగతి వేరు. ఎన్నికల ప్రజాస్వామ్యం కొనసాగుతున్న కాలంలో ఒక ప్రభుత్వం, అది ఎంత తిరోగమన స్వభావం కలిగినది అయినప్పటికీ, కొన్ని పరిమితుల్లో వ్యవహరించాల్సి వస్తుంది. సంక్షోభం ముంచుకొస్తోందని కొంతమంది "తెలివైన వాళ్ళు" ముందుగానే హెచ్చరించినంత మాత్రాన ప్రభుత్వం తన ఖర్చుల్ని వెంటనే తగ్గించుకోలేదు. సంక్షేమ పథకాలను (అవి ఎంత పరిమితం అయినప్పటికీ) కుదించుకోలేదు. పెన్షన్ చెల్లింపులకు కోత పెట్టలేదు. ఉపాధ్యాయులు, డాక్టర్లు, ఇతర ప్రభుత్వోద్యోగుల జీతాలను చెల్లించకుండా నిలుపు చేయడం దానికి సాధ్యం కాదు.

ఒకానొక దేశ ఆర్థిక వ్యవస్థ విదేశీ చెల్లింపులలో లోటు సమస్యను ఎదుర్కొంటున్న సందర్భంలో ఆ ఇబ్బంది తాత్కాలికమైనదిగా కనిపిస్తున్నప్పుడు ఆ దేశ ప్రభుత్వం ఆ సమస్యను అధిగమించడానికి విదేశీ రుణాలకోసం పోతుంది. అప్పటివరకూ ఎటువంటి సంక్షోభమూ లేనందువలన ఆ విధంగా విదేశీ రుణాన్ని తీసుకోవడంలో ఇబ్బంది ఉండదు. ప్రభుత్వ వ్యయంలో కోతలు పెట్టడం, దాని పర్యవసానంగా ప్రజలకు ఇబ్బందులు కలిగించడం, దానికి తోడు ఆర్థిక మాంద్యం ఏర్పడే వాతావరణం నెలకొనడం–వీటన్నింటికన్నా విదేశీ రుణాన్ని తీసుకోవడమే మెరుగైన ప్రత్యామ్నాయంగా కనిపిస్తుంది. కాని, ఒకవేళ ఈ విదేశీ చెల్లింపులలో లోటు అనుకున్నదానికన్నా ఎక్కువ కాలంపాటు కొనసాగిందనుకోండి. అప్పుడు విదేశీ రుణాలను పదే పదే తీసుకోవలసి వస్తుంది. ఆ విధంగా తీసుకున్నప్పుడు విధించే షరతులు అంతకంతకూ విషమంగా తయారౌతాయి. కొద్ది కాలంలోనే ఆ దేశం ఆర్థిక సంక్షోభాన్ని చవి చూడవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.

ఇలా చెప్తున్నానంటే దానర్థం శ్రీలంక లో రాజపక్స ప్రభుత్వం ఏ తప్పూ చేయలేదని కాదు. ఆ ప్రభుత్వం పరోక్ష పన్నులను భారీగా తగ్గించింది. దాని ఫలితంగా తగ్గిన ప్రభుత్వ ఆదాయాన్ని పూడ్చుకోడానికి సంపన్నులపై ప్రత్యక్ష పన్నులను విధించివుం డాల్సింది. కాని ఆ విధంగా చేయకపోవడంతో అక్కడ ద్రవ్యలోటు భారీగా పెరిగిపోయింది. ఆ తర్వాత సంపద పన్ను కొద్ది మేరకు పెంచినా, ద్రవ్యలోటును పూడ్చుకోడానికి అది ఏ మాత్రమూ సరిపోలేదు. అక్కడ పాలనా నిర్వహణలో జరిగిన లోపాలూ చాలా ఉన్నాయి. కాని ఆ ప్రభుత్వం చేసిన పొరపాట్లను మాత్రమే చూసి, నయా ఉదారవాద చట్రంలో ఆ వ్యవస్థ ఉన్న వాస్తవాన్ని చూడకపోతే అది పొరపాటు అవుతుంది. ఆ నయా ఉదారవాద విధానాల అమలు యొక్క ఫలితాలను వ్యతిరేకిస్తూ ఇప్పుడు అక్కడి ప్రజానీకం పెద్ద సంఖ్యలో రోడ్లపైకి వస్తున్నారు.

శ్రీలంక సంక్షోభం అనుభవాల నుండి రెండు స్పష్టమైన పాఠాలు నేర్చుకోవచ్చు. ఒక దేశంలో ఒకపక్క సంక్షేమ విధానాలను అమలు చేయడం, మరోవైపు నయా ఉదారవాద విధానాలను అమలు చేయడం–ఈ రెండింటికీ పొంతన కుదరదు. మూడవ ప్రపంచ దేశాలలోకెల్లా ఎక్కువ స్థాయిలో సంక్షేమ విధానాలను గతంలో అమలు చేసిన దేశం శ్రీలంక. నయా ఉదారవాద విధానాల జోలికి పోకుండా సంక్షేమ విధానాలను అమలు చేస్తున్న దేశం గనుక ఉన్నట్టుండి విదేశీ మారక లోటును ఎదుర్కొంటే దానిని తట్టుకోగలుగుతుంది. విదేశీ రుణం తీసుకోకుండానే, అప్రధానమైన సరుకుల దిగుమతులను తగ్గించుకోడం ద్వారా విదేశీ చెల్లింపు సమస్యను అది ఎదుర్కోగలుగుతుంది. కాని నయా ఉదారవాద విధానాలను అమలు చేసినప్పుడు దిగుమతుల మీద ప్రభుత్వ నియంత్రణలు ఉండవు. అందువలన అప్రధానమైన దిగుమతులను తగ్గించగల శక్తి ఆ ప్రభుత్వానికి ఉండదు. అప్పుడు ఆ ప్రభుత్వానికి రెండే దారులు ఉంటాయి. సంక్షేమ పథకాలను కుదించి ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడమో, లేక విదేశీ రుణాన్ని తీసుకోవడమో–ఈ రెండింట్లో ఏదో ఒకటి చెయ్యాలి. అలా తీసుకున్నాక ఏ కారణం వల్లనైనా ఆ దేశపు విదేశీ మారక ఆదాయం తగ్గిందనుకోండి. ఆ ఇబ్బందిని అధిగమించడానికి మళ్ళీ రుణం తీసుకోవలసి వస్తుంది. అప్పుడు విధించే షరతులు చాలా కఠినంగా ఉంటాయి. దాని వలన ఆ దేశం రుణ ఉచ్చులో చిక్కుకుపోతుంది. ఒకసారి అలా చిక్కుకుపోయాక ఆ తర్వాత సంక్షేమ విధానాలను కొనసాగించడం అసంభవం అవుతుంది. మొదట్లో అటు సంక్షేమ విధానాలను, ఇటు నయా ఉదారవాద విధానాలను ఏకకాలంలో అమలు చేయవచ్చునని అనిపించినప్పటికీ, పోను పోను ఆ రెండింటికీ పొంతన కుదరక దేశం ఆర్థిక చిక్కుల్లో పడి హఠాత్తుగా అనుకోని షాక్‌లకు గురి కావలసివస్తుంది. అటువంటి షాక్ లు ఎదురవగానే నయా ఉదారవాద విధానాలకు, సంక్షేమ విధానాలకు పొంతన కుదరదన్న వాస్తవం బైట పడుతుంది. ఇక దానిని కప్పిపుచ్చడం సాధ్యం కాదు.

కాని ఈ వాస్తవాన్ని నయా ఉదారవాద సమర్థకులు అంగీకరించరు. నయా ఉదారవాద విధానాలను అమలు చేయడం వలన "పెట్టుబడులు పెట్టడానికి అనువైన వాతావరణం'' ఏర్పడుతుందని, విదేశీ పెట్టుబడులను ఆకర్షించగలగడమే గాక, దేశీయ పెట్టుబడులు కూడా ఊపందుకుంటాయని వారంటారు. దాని ఫలితంగా స్థూల జాతీయోత్పత్తి పెరుగుదల వేగవంతం అవుతుందని, అప్పుడు ప్రజా సంక్షేమ విధానాలను అమలు చేయగల సామర్థ్యం పెరుగుతుందని వాళ్ళు చెప్తారు. ఈ వాదనలో రెండు లోపాలు ఉన్నాయి.

**మొదటిది :** కేవలం జిడిపి వృద్ధి సాధించినంత మాత్రాన సంక్షేమ విధానాలను అమలు చేయగల శక్తి ప్రభుత్వానికి వచ్చెయ్యదు. అలా రావాలంటే సంపన్నులపై అదనపు పన్నులు విధించాలి. కాని "పెట్టుబడులు పెట్టడానికి అనువైన వాతావరణం" ఉండాలంటే సంపన్నులమీద పన్నులు తగ్గించాలే తప్ప పెంచకూడదు. అందువలన జిడిపి వృద్ధి ఉన్నా, ప్రభుత్వాదాయం పెరగదు. సంక్షేమ పథకాలను అమలు చేయగల శక్తీ పెరగదు. నయా ఉదారవాద విధానాలను చేపట్టకమునుపు ఆ దేశంలో సంక్షేమ విధానాలు అమలులో ఉంటే, నయా ఉదారవాద విధానాలను అమలు చేయడం ప్రారంభించాక ఒకానొక సమయంలో ఆ దేశం "షాక్" లకు గురి కావలసి వస్తుంది. ఇక ఆ తర్వాత నయా ఉదారవాద విధానాలను విడనాడి సంక్షేమ విధానాలను కొనసాగించడమా లేక నయా ఉదారవాద విధానాలను కొనసాగిస్తూ సంక్షేమ విధానాలను విడనాడడమా అన్నది తేల్చుకోవలసి వస్తుంది.

ఇక రెండో గుణపాఠం : నయా ఉదారవాద వ్యవస్థలో ప్రతీ దేశమూ ఇటువంటి "అదనపు సంక్షోభానికి" గురయ్యే ప్రమాదం ఉంది. శ్రీలంకలో జరిగినట్టే వేరే ఏ దేశంలోనైనా (నయా ఉదారవాద విధానాలను అమలు చేసే ఏ దేశంలోనైనా) జరగవచ్చు. ఇటువంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే సంక్షేమ పథకాల మీద వ్యయాన్ని తగ్గించుకోవడం, ప్రభుత్వ వ్యయాన్ని కుదించడం వంటి చర్యలు అనివార్యం అని కొందరు భారతదేశ వ్యాఖ్యాతలు ప్రకటిస్తున్నారు. ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాలు ఇస్తున్నారు. కాని అది పరిష్కారం కాజాలదు. నయా ఉదారవాద విధానాల ఉచ్చు నుండి బైట పడడమే అసలైన పరిష్కారం ఔతుంది. ఇది అంత తేలికేమీ కాకపోవచ్చు. కాని మరో మార్గం లేదు. శ్రీలంక ప్రభుత్వం చేసిన తప్పిదం అల్లా ఆ దేశాన్ని నయా ఉదారవాద ఉచ్చు లోకి నెట్టడమే. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ప్రతీ దేశాన్నీ నయా ఉదారవాద ఉచ్చులోకి లాగడానికి అన్ని విధాలా ప్రయత్నిస్తుంది. బలవంతంగానైనా ఆ ఉచ్చులోకి నెడుతుంది. శ్రీలంక విషయంలోనూ అదే జరిగింది.

**(స్వేచ్ఛానుసరణ)**

ఉద్యమ వార్తలు

# దాచూరి రామిరెడ్డి గారి వర్ధంతి సభలు

## శ్రీకాకుళం



**రాజాం :** రాజాం మండలం లో కామ్రేడ్ దాచూరి రామిరెడ్డి గారి వర్ధంతి సమావేశం సందర్భంగా ఆయన ఆశయాలను మరలా జ్ఞాపకం చేస్తున్న యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఆర్ మోహన రావు, ఎస్.టి.ఎఫ్.ఐ. వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, అమరజీవి దాచురి రామిరెడ్డి ఆరవ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన వర్ధంతి వేడుకలు కార్యక్రమంలో పాల్గొన్న మిత్రలు రెడ్డి మోహనరావు, కురిటి బాలమురళి కృష్ణ, ఎం.కృష్ణమూర్తి, వేగిరెడ్డి శివరామ్ నాయుడు, డి.భాస్కర రావు, బి.నాగేశ్వరావు, టి.అరుణ్ కుమార్, ఎం.శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం



**పొదిలి :** మాజీ శాసనమండలి సభ్యులు, ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపకులు కీ:శే. దాచూరి రామిరెడ్డి గారి 6 వ వర్ధంతి సభ ఎ. బాదుల్లా అధ్యక్షతన పొదిలి పెన్షనర్స్ భవనంలో జరిగినది. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ సెక్రటరీ జి.వి. బ్రహ్మం, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ ఎ.వీరారెడ్డి, ట్రెజరర్ షేక్ మదార్ వలి, గౌరవ అధ్యక్షులు డి.ఎల్.నరసింహారావు, కె.ఎ. మోహనరావు, మహిళా కార్యదర్శి డి.దానమ్మ, పెన్షనర్లు, అభిమానుల పాల్గొన్నారు.

## కడప

### ఉపాధ్యాయ ఉద్యమ మార్గదర్శకుడు దాచురి-యుటిఎఫ్



ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు దాచు రామిరెడ్డి ఆరో వర్ధంతి సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా మాట్లాడుతూ 1974 ఆగస్టు 10న ఆంధ్రప్రదేశ్ ఐక్యఉ పాధ్యాయ ఫెడరేషన్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు.

ప్రస్తుతం ఉపాధ్యాయ వర్గం మధ్య తరగతి రూపాన్ని సంతరించు కుంది. ఇప్పుడు ఉపాధ్యాయులు కొత్త సవాళ్ళు ఎదుర్కొంటున్నారు. పాలక వర్గాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కదాన్ని తుంగలోతొక్కుతున్నారు. ఇటువంటి సమయంలో దాచూరి వంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉమ్మడిగా పోరాడవలసిన సమయము ఆసన్నమైంది. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు రవికుమార్ జిల్లా ట్రెజరర్ మహేష్ బాబు జిల్లా కార్యదర్శులు చంద్రశేఖర్ గంగన్న శివ ప్రసాద్ వీరనారాయణ శివశంకర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు

### ఉపాధ్యాయ ఉద్యమ దిక్సూచి దాచూరి



**ప్యాపిలి :** స్థానిక పాఠశాలలో ప్యాపిలి మండల శాఖ అధ్యక్షులు సర్వజ్ఞ మూర్తి అధ్యక్షతన నిర్వహించిన దాచూరి వర్ధంతి కార్యక్రమంలో ముందుగా దాచూరి చిత్ర పటానికి మహిళా కార్యకర్తలు శాంతి ప్రియ,లక్ష్మి పూల మాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి, జిల్లా నాయకులు నరసింహారెడ్డి, లతీఫ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ చంద్ర మోహన్ ఆర్థిక కార్యదర్శి మోహన్, జిల్లా కౌన్సిలర్ ఆంజనేయ ప్రసాద్, రాజేంద్ర, శ్రీనివాసులు, సుమన్, రమేష్ నాయుడు, నందీశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం

### ఉపాధ్యాయ లోకానికి దిక్సూచి



ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయం నందు అమరజీవి దాచూరి రామి రెడ్డి గారి వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సభకు జిల్లా గౌరవ అధ్యక్షులు రమణయ్య గారి అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజంలో తలెత్తుకొని బ్రతుకుతున్నారంటే ఆయన పోరాట స్ఫూర్తి, కార్యదక్షత వలన జరిగిందన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులు రమణయ్య మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె. నాగేంద్ర, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండప్ప, మహబూబ్ బాషా, గంగాధర్, వీరాచారి, శేషప్ప, దస్తగిరి, చంద్రారెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ వార్తలు

# మే డే ఉత్సవాలు

## శ్రీకాకుళం



**రాజాం :** మేడే సందర్భంగా రాజాం తెలగా వీధి పాఠశాలలో యూటీఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న మేడే వేడుకలలో యూటీఫ్ పతాక ఆవిష్కరణ చేయుచున్న యూటీఫ్ సీనియర్ నాయకులు వేగిరెడ్డి శివరాం నాయుడు. ఇందులో రాష్ట్ర యూటీఫ్ ఆడిట్ కమిటీ సభ్యులు రెడ్డి మోహన్ రావు, జిల్లా కార్యదర్శులు పి వాసు,కె బాలమురలి కృష్ణ, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు యం కృష్ణ మూర్తి, రాజాం మండల అధ్యక్షులు యం శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి టి అరుణకుమార్,రాజాం డివిజనల్ అధ్యక్షులు జి చంద్రశేఖర్ నాయుడు, కార్యదర్శి పి మురళి, డి భాస్కర్ రావు,సి నారాయణరావు, బాబూరావు మరియు భాస్కర్ రావు పాల్గొని కార్మిక దినోత్సవ ముఖ్య ఉద్దేశించి ప్రసంగించారు.

## కర్నూలు

### మే డే స్ఫూర్తితో సిపిఎస్ రద్దుకు పోరాడుతాం



**ఎమ్మిగనూరు :** మే డే స్ఫూర్తితో సిపిఎస్ రద్దు అయ్యేంతవరకు పోరాడుతామని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి యన్.నాగమణి, జిల్లా అధ్యక్షుడు జె.యల్లప్ప పేర్కొన్నారు. స్థానిక ప్రాంతీయ కార్యాలయం లో మే డే సందర్భంగా యుటియఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు బి.జి.మాదన్న ఎగురవేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణలో భాగంగా 30 సం॥లకు పైగా సర్వీస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల శ్రమను సిపిఎస్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంటుందని పేర్కొన్నారు. సిపిఎస్ రద్దు తప్ప ఎలాంటి ప్రత్యామ్నాయాన్ని యుటియఫ్ అంగీకరించబోదని సిపిఎస్ రద్దు అయ్యేంతవరకు ఉద్యమాల ద్వారా పోరాడుతూనే వుంటామని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో యం.నాగరాజు, యస్.దావీదు, రాఘవేంద్ర, కౌలన్న, దేవపాల్, రామాంజనేయులు, సుధాకర్, చిన్న ఎల్లప్ప, లక్ష్మన్న, రాజు, గురుస్వామి, రవికుమార్, ప్రసాద్, శంకరయ్య, చంద్రపాల్, బాబు, వేణుగోపాల్, నల్లారెడ్డి, బాలరాజు, యస్. నాగరాజు, హానీఫ్, ఖాజ, పాలాగి, అశోక్ పాల్గొన్నారు.

**ఆదోని :** మే డే స్ఫూర్తితో సిపిఎస్ రద్దయ్యేంతవరకు పోరాడు తామని యుటియఫ్ జిల్లా కార్యదర్శి టి.గాదిలింగప్ప, మండల ప్రధానకార్యదర్శి ఓ.రంగన్న అన్నారు. ఆదోని పట్టణంలోని యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మే డే సందర్భంగా యుటియఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు ఐ.కృష్ణమూర్తి ఎగుర వేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు శ్రీనివాసులు, యుటియఫ్ సీనియర్ నాయకులు పెద్దయ్య, జంబులింగయ్య, బసప్ప, నర్సయ్యగౌడ్, రాజహుసేన్, సక్కరి భాస్కర్ పాల్గొన్నారు.

### జిపిఎస్ విధానాన్ని విరమించుకోవాలి



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు అమలు చేసేందుకు తీసుకువచ్చిన జిపిఎస్ పెన్షన్ విధానాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె సుధాకర్ పేర్కొన్నారు. కర్నూల్ నగరంలోని స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె సుధాకర్ జిల్లా సహాధ్యక్షులు జయరాజ్ యుటిఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు హేమంత్, రవికుమార్, యోహెూసువ, నవీన్, పాటి.మద్దిలేటి, మారెప్ప, కలామ్ రంగాప్రసాద్, దుర్గ, శ్రీనివాసు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సుధాకర్ జయరాజు రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల సంక్షేమానికి తూట్లు పొడుస్తున్నారన్నారు. ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. వెంటనే సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.



**ప్యాపిలి :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో 136 వ ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని (మేడే వేడుకలు) ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్యాపిలి పట్టణంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మండల శాఖ అధ్యక్షులు సర్వజ్ఞ మూర్తి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా మండల సీనియర్ నాయకులు నందీశ్వర రెడ్డి యుటిఎఫ్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నరసింహా రెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు అబ్దుల్ లతీఫ్ మాట్లాడుతూ ఎన్నో కష్టాలకు ఓర్చుకొని 15 గంటల పని విధానాన్ని 8 గంటలకు తీసుకొని రావడంలో ఎంతో మంది తమ ప్రాణాలను సైతం అర్పించారని దాని ఫలితంగా 8 గంటల పని విధానం రావడం జరిగిందని పేర్కొన్నారు.ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కార్మికుల చట్టాలను హరించి వేస్తూ వారి ఆశలపై నీళ్లు చల్లడం జరుగుతుందని విమర్శించారు.కనీస వేతనం ప్రతి కార్మికునికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు నెలలుగా అంగన్వాడీ సిబ్బందికి జీతాలు చెల్లించడం లేదని కావున పెండింగ్ లో ఉన్న మార్చి,ఏప్రిల్ నెలల జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో కార్మిక సంఘాలు చేపట్టే ప్రతి పోరాటానికి యుటిఎఫ్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల సహాధ్యక్షులు హుసేన్ బాషా,జిల్లా కౌన్సిలర్ చంద్ర మోహన్, మోహన్, సుమన్, శ్రీనివాసులు,రమేష్ నాయుడు, ఆంజనేయ ప్రసాద్,రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం



నేడు యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయం ఉరవకొండ అనంతపురం జిల్లా నందు మే డే సందర్భంగా యుటియఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ పతాకావిష్కరణ గావించడం జరిగింది. ఈ పతాకావిష్కరణ లో జిల్లా కార్యదర్శి రామప్ప చౌదరి ఉరవకొండ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్ నాగరాజు వజ్రకరూరు ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌరవాధ్యక్షులు శ్రీనివాస గుప్తా ఉపాధ్యక్షులు జయరాములు శ్రీనివాసులు సుధాకర్ నాగరాజు బండయ్య ఉమాపతి సంజీవ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఈ రోజు మేడే సందర్భంగా రాజాం తెలగా వీధి పాఠశాల లో యూటీఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న మేడే వేడుకలలో యూటీఫ్ పతాక ఆవిష్కరణ చేయుచున్న యూటీఫ్ సీనియర్ నాయకులు వేగిరెడ్డి శివరాం నాయుడు. ఇందులో రాష్ట్ర యూటీఫ్ ఆడిట్ కమిటీ సభ్యులు రెడ్డి మోహన్ రావు, జిల్లా కార్యదర్శిలు పి వాసు,కె బాలమురలి కృష్ణ, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు యం కృష్ణ మూర్తి, రాజాం మండల అధ్యక్షులు యం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి టి అరుణకుమార్,రాజాం డివిజనల్ అధ్యక్షులు జి చంద్రశేఖర్ నాయుడు, కార్యదర్శి పి మురళి, డి భాస్కర్ రావు,సి నారాయణరావు, బాబూరావు మరియు భాస్కర్ రావు పాల్గొని కార్మిక దినోత్సవ ముఖ్య ఉద్దేశించి ప్రసంగించారు.




## యుటియస్ ఎస్ఎస్‌సి మోడల్ టెస్ట్ పేపర్లు ఆవిష్కరణ

**గుంటూరు :** 10వ తరగతి విద్యార్థులు సమాయత్తం కావడానికి ఉపయోగపడే మోడల్ పేపర్స్‌తో కూడిన స్టడీ మెటీరియల్ యుటియఫ్ విడుదల చేస్తూ ఉంది. ఈ సంవత్సరం కూడా సిలబస్‌కి అనుగుణంగా తెలుగు, ఇంగ్లీషు మీడియం స్టడీ మెటీరియల్ రూపొందించి ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు గారి చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. గుంటూరు జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ కరోనా వలన విద్యా రంగంలో నెలకొన్న అననుకూల పరిస్థితులలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించుటకు వీలుగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే పుస్తకం రూపొందించడం జరిగిందని అన్నారు.

రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ పిల్లలకి చక్కగా ఉపయోగపడతాయని తెలియజేసారు. పుస్తకాలను పాఠశాల యాజమాన్యాలు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులకు ఈ పుస్తకాలని అందించి ప్రోత్సహించాలని కోరారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.కళాధర్ మాట్లాడుతూ అతి తక్కువ పుస్తకం ధరకు తెలుగు, ఇంగ్లీషు మీడియంలు విద్యార్థులకు అందు బాటులో ఉండేలా మెటీరియల్ అందిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి యు.రాజశేఖర్, కార్యదర్శు లు జి.వెంకటేశ్వర్లు, సిహెచ్. ఆదినారాయణ, ఎన్.వి.జగదీశ్‌కుమార్, ఎం.డి.షకీలా బేగం, జి.వెంకటేశ్వరరావు, జి.విజయ కమలా మరియు రమేష్ పాల్గొన్నారు.

**ఉద్యమ వార్తలు**

## సిపిఎస్ రద్దు అయ్యేవరకు యుటియఫ్ పోరాటం

**గుంటూరు :** ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పెనుశాపంగా మారిన సిపిఎస్ విధానం రద్దు అయ్యే వరకు యుటియఫ్ పోరాటం చేస్తుందని, యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు తెలియజేసారు. యుటియఫ్ గుంటూరు జిల్లా శాఖ ఆఫీస్ బేరర్స్ (విస్తృత కార్యదర్శివర్గం) సమావేశం జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన ఎన్నికల హామీలలో అతి ముఖ్యమైన హామీ "సిపిఎస్ రద్దు చేస్తాను" అని, హామీ నిలబెట్టుకోవాలని అన్నారు. సిపిఎస్ రద్దు కోసం రోడ్ మ్యాప్‌లు పరిష్కారం కాదని, రద్దు తప్ప మరేమార్గం లేదని తెలియజేసారు.

ఇప్పటికే రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, ఢిల్లీ వంటి రాష్ట్రాలు సిపిఎస్ రద్దు ప్రకటించాయని, ఆ బాటలోనే కొన్ని రాష్ట్రాలు ప్రకటించ పోతున్నాయని, మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు సైతం సిపిఎస్ రద్దును ప్రకటించాలని కోరారు.

యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి. ప్రేమ్‌కుమార్, ఎం.కళాధర్‌లు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కోరుతూ ఈ నెల 9వ తేదీన గుంటూరు మరియు నర్సరావుపేటలో వేలాదిమందితో సిపిఎస్ సదస్సు నిర్వహించనున్నట్లు తెలియజేసారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఈ సదస్సుకు హాజరు కానున్నట్లు తెలియజేసారు.




పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన శాసనమండలి సమావేశంలో సిపిఎస్ రద్దు చేయాలని పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయటంతో ఏప్రిల్ 4న ఉద్యోగ సంఘాలతో చర్చిస్తామని, అది కూడా జరగలేదన్నారు. 2 లక్షలపైగా వున్న సిపిఎస్ ఉద్యోగులు కుటుంబాలలో ఆనందం నింపాలంటే సిపిఎస్ రద్దు తప్ప ఇంకో మార్గం లేదన్నారు. సిపిఎస్ పోరాటాలతో మమైకమై ప్రత్యక్షంగా పాల్గొంటామని తెలియజేసారు.

రాష్ట్ర సహాధ్యక్షులు ఎ.ఎన్.కుసుమకుమారి, రాష్ట్ర ఆడట్ కమిటీ కన్వీనర్ టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు, రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు, జిల్లా గౌరవాధ్యక్షులు పి.వి.శ్రీనివాస రావు, సహాధ్యక్షులు ఎన్.సుందరరావు, ఎ.ఎల్.శివ పార్వతి, జిల్లా కోశాధికారి యు.రాజశేఖర్, జిల్లా కారర్యదర్శులు జి.శాంతరావు, జి.వెంకటేశ్వర్లు, కె.సాంబశివరావు, కె.తిరుపతిస్వామి, ఎన్.వి. జగదీష్, ఎం.వి.బి.సుబ్రహ్మణ్యం, సిహెచ్. శ్రీనివాసరావు, ఎం.డి. షకీలాబేగం, బి.ఆదిలక్ష్మి, జి.విజయకుమార్, కె.శ్రీనివాసరెడ్డి, వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎస్ రద్దు చేయకపోతే పోరాటమే

**ఉరవకొండ జోన్:** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉరవకొండ జోన్ ఆధ్వర్యంలో సి పి ఎస్ రద్దు రద్దు కై బైక్ ర్యాలీ, పోరుగర్జన పోస్టర్లను యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రామప్ప చౌదరి ఉరవకొండ జోన్ యుటిఎఫ్ నాయకులు కార్యకర్తలు స్థానిక యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయం నందు ఆవిష్కరించారు.

జిల్లా కార్యదర్శి రామప్ప చౌదరి గారు మాట్లాడుతూ ప్రభుత్వం మార్చి 31 లోపల సి పి ఎస్ రద్దు కు రోడ్ మ్యాప్ ప్రకటిస్తామని ఏప్రిల్ 3వ తేదీన సంఘాలతో చర్చిస్తామని దానిని ఏప్రిల్ 7వ తేదీకి వాయిదా వేసి చివరగా రద్దు చేశారు. ప్రభుత్వానికి సిపిఎస్ రద్దు చేసే దానికి సుముఖంగా లేదని అనుమానం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాలో సి పి ఎస్ రద్దుకై పోరుగర్జన బైక్ ర్యాలీ ఏప్రిల్ 18వ తేదీన మడకశిర నుండి మరియు రాయదుర్గం నుండి ఏకకాలంలో ప్రారంభిస్తామిస్తున్నట్లు తెలిపారు.

ఉరవకొండ జోన్ నాయకులు రఘు శేఖర్ నాగరాజు మాట్లాడుతూ ఇప్పటికే రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్ వంటి రాష్ట్రాలు సి.పి.ఎస్. విధానాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించాయి. ఆ బాటలోనే మరికొన్ని రాష్ట్రాలు విధానపరమైన నిర్ణయాన్ని ప్రకటిస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం ఇంకా చర్చల పేరుతో ఉద్యోగుల్ని మోసం చేయడమేంటని ప్రశ్నించారు.

ఎన్ని సార్లు చర్చలకు పిలిచిన సి.పి.ఎస్. విధానాన్ని రద్దు చేయడం తప్ప మరొక ప్రత్యామ్నాయాన్ని యుటియఫ్ అంగీకరించబోదని స్పష్టంచేశారు.

ఈ నేపథ్యంలో యుటియఫ్ ఆధ్వర్యంలో సి.పి.ఎస్. విధానాన్ని రద్దు చేయాలన్న ఏకైక డిమాండ్ తో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన పోరుగర్జన- బైక్ ర్యాలీకి ఉద్యోగులు, ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉరవకొండ ప్రధాన కార్యదర్శి నాగరాజు అధ్యక్షులు రాజశేఖర్ వజ్రకరూరు ప్రధాన కార్యదర్శి శేఖర్ సహ అధ్యక్షులు జయరాములు విడపనకల్లు ప్రధాన కార్యదర్శి రఘు అధ్యక్షులు శ్రీధర్ మైలార్ లింగ వేణుగోపాల్ బండ య్య సంజీవ ఇస్లాం భాష మోహన్ శ్రీనివాసులు ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

**ఉద్యమ వార్తలు**

## యుటియఫ్ చేజర్ల మండల శాఖ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ -2022 నిర్వహణ



నెల్లూరు జిల్లా చేజర్ల మండలం యుటియఫ్ శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్12 వ తేదీన మండలంలోని 4 నుండి 8వ తరగతుల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ ను నిర్వహించడం జరిగింది. ఇందులో 5 వందల మంది విద్యార్థులు పరీక్ష రాశారు.

ప్రతి తరగతిలోను ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలతో పాటు టాప్ 10స్థానాలు సాధించిన వారికి షీల్డ్, ప్రశంసాపత్రం, మెడల్ లతో పాటు బహుమతులు అందజేశారు.

బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ విద్యాపరమైన విషయాల్లో చేజర్ల మండలం జిల్లాకే తలమానికమని పేర్కొన్నారు. చేజర్ల మండలంలో యుటిఎఫ్ నాయకులు - ఉపాధ్యాయులు విద్యతోపాటు సామాజికపరమైన అంశాల్లో కూడా చురుకైన పాత్ర పోషిస్తున్నారన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షలను నిర్వహించడం సంతో షకరంగా ఉందన్నారు. మండలం లోని అన్ని పాఠ శాలల నుంచి విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పరీక్ష వ్రాయడం ఉపాధ్యాయుల పనితీరుకు అద్దంప డుతుందన్నారు. ఇక్కడి ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల లోనే చదివిస్తుండడం గమనార్హమన్నారు. విద్యా బోధనలోను ఒకరికొకరు పోటీపడుతుంటారని ఆ యన పేర్కొన్నారు. మొదటగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టిన ఘనతకూడా చేజర్ల ఉపాధ్యాయులకే దక్కుతుం దన్నారు. ఒక పేద విద్యార్థినిని దత్తత తీసుకొని తన పై చదువులకు అయ్యే ఖర్చులు ఈ మండల ఉపాధ్యాయులు భరిస్తున్నారని అభినందించారు.

యుటియఫ్ పత్రిక ప్రధానసంపాదకులు పి. బాబురెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో నైపుణ్యాలు వెలికి తీసేందుకు ఇటువంటి టాలెంట్ టెస్ట్ లు అవసరం ఉందని తెలియజేశారు. ఇందుకు ఆర్థిక సహకారం అందించిన వేలూరు కేశవ చౌదరి,గణపతి రెడ్డి లను అభినందించారు.

ఈ కార్యక్రమంలో యు.టి ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి వి.వి.శేషులు, యుటియఫ్ జిల్లా కార్యదర్శి మాదాల రవిబాబు, చేజర్ల మండల విద్యాశాఖాధికారి పంచాగ్నుల కళాధర్, చేజర్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి. హైమావతి, యుటియఫ్ మండల అధ్యక్షుడు ఆర్.వెంక టకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్. రమణయ్య, మండలంలోని ఉపాధ్యాయులు యుటిఎఫ్ కార్యవర్గ సభ్యులు, సిఆర్పిలు పాల్గొన్నారు.




## జాతీయ సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన యుటిఎఫ్ కార్యకర్తలు

**డోన్ :** ప్రజలను రక్షించండి - దేశాన్ని కాపాడండి అనే నినాదాలతో సి ఐ టి యు,వామపక్షాలు మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ సార్వత్రిక సమ్మెకు యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించిన సందర్భంగా డోన్ పట్టణంలోని సి ఐ టి యు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన దేశ వ్యాప్త సమ్మెకు సంఘీభావంగా పాల్గొనడం జరిగిందని యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్ ఎస్ బాబు,యుటిఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు మాణిక్యంశెట్టి, జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ నిలిపి వేయాలని,కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,స్కీమ్ వర్కర్లను ఉ ద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు మరియు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని,కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని,సి పి యస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని,నిత్యావసర వస్తువులు,డీజిల్,పెట్రోల్ గ్యాస్ ధరలను నియంత్రించాలని, ప్రతి కార్మికునికి కనీస వేతనంగా 26000 రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని, పి ఎఫ్ పెన్షనర్లకు కనీస పెన్షన్ 10 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సి.ఐ.టి.యు. కార్మిక సంఘాలు,వామపక్షాలు,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు చేపడుతున్న జాతీయ సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలిపారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు లతీఫ్, డోన్ మండల ప్రధానకార్యదర్శి ప్రసాద్ రెడ్డి, అధ్యక్షులు రామ మూర్తి,సుబ్బ రాయుడు,రఘు నాయక్, మద్దిలేటి, హమీద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఉద్యమ వార్తలు**

## ఎన్.ఇ.పి. రద్దు కై యుటిఎఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ

- సర్కులర్ 172 ను రద్దు చేయాలి.
- నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి
- 3 4 5 తరగతుల ను తరలించ వద్దు
- ప్రతి గ్రామంలోనూ ప్రాథమిక పాఠశాలను యధావిధిగా కొనసాగించాలి.
- ఉన్నత పాఠశాలలో సమాంతర మీడియంలు కొనసాగించాలి.
- విద్యను అందుబాటులో ఉంచాలి.
- ఊరు బడికి ఉరి వేయవద్దు.
- పాఠశాలను యధా విధంగా కొనసాగించాలని.

6 రకాల పాఠశాలలు వద్దు ప్రాథమిక విద్యా విధానమే ముద్దు అని నినాదాలు చేస్తూ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో రాజాం పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. నూతన విద్యా విధానం రద్దు చేయాలని బడుగు బలహీన వర్గాలకు విద్యను అందుబాటులో ఉంచాలని కోరుతూ స్థానిక బొబ్బిలి సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి




తమ నిరసనను కొనసాగించారు. నూతన విద్యా విధానాన్ని రద్దు చేసే వరకు తమ యొక్క పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా తల్లిదండ్రులు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రెడ్డి మోహన్ రావు జిల్లా కార్యదర్శి బాలమురళీకృష్ణ, రాజాం మండల శాఖ అధ్యక్షులు మూడడ్ల శ్రీనివాసరావు, వి నాగేశ్వర రావు జి రమేష్ కె శ్రీనివాసరావు శ్రీరామచంద్రమూర్తి ఎం రమేష్ ఎన్ శ్రీరాములు మొగలి వలస నందిపేట ఎస్సీ కాలనీ మల్లికార్జున కాలనీ గాయత్రీ కాలనీ మల్లయ్య పేట తదితర కాలనీ నుండి విద్యార్థులు తల్లిదండ్రులు యువకులు పాల్గొన్నారు.

## పూర్వ భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 115వ జయంతి

**అనంతపురం :** స్వాతంత్ర సమరంలో ప్రధాన భూమిక పోషించి, సుదీర్ఘం కాలం మంత్రిగా పని చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 115వ జయంతిని పురస్కరించుకొని ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అనంతపురం జిల్లా శాఖ పక్షాన నివాళులు తెలియజేశారు. బడుగు బలహీన అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషిచేసిన జగ్జీవన్ రామ్. అంటరానితనానికి వ్యతిరేకంగా, దేశంలో ప్రజారాజ్య నిర్మాణానికి నిరంతరం కృషిచేసిన మహోన్నత వ్యక్తి. భారతదేశంలో వ్యవసాయ రంగం నూతన పోకడలకు ఆద్యుడు. కానీ ఈరోజు వ్యవసాయ రంగం సంక్షోభంలో పడుతున్నది. సంక్షేమ ఫలాలు క్రింది స్థాయి వరకు అందే టందుకు కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగేంద్ర, కోశాధికారి లింగమయ్య, సీనియర్ నాయకులు బి.రామకృష్ణ, మండల నాయకులు విక్టర్, గంగాధర్, శ్రీనివాసులు,సుబ్బరాయుడు, చంద్రమోహన్, అనిల్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రదాత జ్యోతి బాపూలే - యుటిఎఫ్

**ప్యాపిలి :** సమాజంలో కుల వివక్షత, అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే అని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు లతీఫ్ పేర్కొన్నారు.జ్యోతి బా పూలే 195 వ జయంతి సందర్భంగా స్థానిక కార్యాలయంలో యుటిఎఫ్ ప్యాపిలి మండల శాఖ అధ్యక్షులు సర్వజ్ఞ మూర్తి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ శాంతియుత ఉద్యమాలే పరిష్కారమని, విద్యా వ్యాప్తి ఒక గొప్ప ఉద్యమం అని మూఢవిశ్వాసాలు తొలగించాలని మనిషిని స్వేచ్ఛగా ఆలోచింప చేయాలని, చిన్నతనంలోనే వివాహం జరిగినప్పటికి తన ధర్మపత్ని అయిన శ్రీమతి సావిత్రి బాయి పూలే గారితో 1848లోనే బాలికల



పాఠశాల స్థాపించి బాలికల విద్య కోసం కృషి చేసిన మహనీయులు అని కొనియాడారు.అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల సహాధ్యక్షులు హుసేన్ బాషా,జిల్లా కౌన్సిలర్ చంద్ర మోహన్,మండల కార్యదర్శి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

**55 సం॥లు దాటిన తర్వాత ఏపిజిఎల్ఐ ప్రపోజల్స్ పంపుట గురించి**

**GOVERNMENTOFANDHRAPRADESH**

**ABSTRACT**

Establishment -APGLI Department-Late submission of proposals by the Proponents - Issue of Policies to those employees who submitted proposals after (55) years of age but premium being recovered continuously from the date when they were within (55) years age-Orders-Issued.

**FINANCE (ADMN-III-Dl,DSA) DEPARTMENT**

**G.O.Rt.No.90** **Dated: 18.04.2022.**

**Read the following:**

e-file.No. FIN04-13/8/2021-GENERAL SEC-DOID received from Director of Insurance.

****

**ORDER:**

In the reference 1st read the Director of Insurance, A.P has requested to issue necessary orders to the Director of Insurance for permitting the subscribers who are in service and who have enhanced their premium prior to attaining 55 years of age and not obtained the respective eligible policies. All such employees may be allowed a time of three (03) months i.e. upto 30-06-2022 for submission of proposal forms in the District Insurance Offices for obtaining polices, provided they were paying premiums prior to attaining 55 years of age and are still in service. The permission will not be applicable to those polices which are settled irrespective of their payment status.

2. After careful examination of the proposal of the Director of Insurance, Government hereby permits the Director oflnsurance, A.P to:

   i. Accept and permit the employees to submit and obtain Policies who are in service and who contributed the premium prior to their attaining the age of 55 years.
   ii. The above employees are given three (3) months time to submit forms and obtain policies.
   iii. In respect of those employees who paid excess premium after crossing 55 years of age, the Director of Insurance shall take necessary action to refund such excess premium amount without interest.
   iv. He should give wide publicity to those instructions, to make awareness to each and every employee from top to bottom in the hierarchies and also bring it to the notice of all Drawing and Disbursement Officers / Head of the Department/ Head of the Office.

3. The Director of Insurance should be very careful and ensure that the proposal fonns are received from the Government employees in time and the policies are issued promptly by maintaining close contact with Drawing and Disbursement Officers / Head of the Department *I* Head of the Office. The employee's Associations should be informed about this facility.

4. The above instructions should be followed scrupulously.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**SHAMSHER SINGH RA WAT**

SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

***

**ప్రభుత్వ శాఖలలో కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీస్**
**మార్చి 2023 వరకు పొడిగింపు**

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Human Resources - Contract Services in Government Departments - Extension of the contractual services up to 31.03.2023- Orders- Issued.

**FINANCE (HR.I-PLG. & POLICY) DEPARTMENT**

**G.O.Rt.No.94** **Dated:21.04.2022**

**Read the following:-**

l.G.O.Rt.No.2501, Fin.(SMPC) Department, dated: 13.07.2006.
2. G.O.Rt.No.4271, Fin.(SMPC) Department, dated: 01-11-2008.
3. G.O.Ms.No.03, Fin. (SMPC-11) Deptt, dated: 12-01-2011.
4. G.O.Ms.No.54, Fin. (HR.I-Plg. & Policy) Dept., dt:17.04.2016.
5. G.O.Ms.No.151, Fin. (HR.l-Plg. & Policy) Dept., dt: 08.08.2016.
6. G.O.Ms.No.220, Fin. (HR.l-Plg. & Policy) Dept., dt:17.11.2016.
7. G.O.Ms.No.144, Fin. (HR.l-Plg. & Policy) Dept., dt: 18-08-2017.
8. G.O.Ms.No.145, Fin. (HR.I-Plg. & Policy) Dept., dt: 18-08-2017.
9. G.O.Ms.No.118, Fin.(HR.I-Plg. & Policy) Dept., dt.01-08-2018.
10.G.O.Ms.No. 58, Fin.(HR.I-Plg. & Policy) Dept., dt.03-07-2019.
11. e-File No.GAD01-SUOMISC/28f2019-SU-I (959482), of General Administration (SU.I) Department.
12. G.O.Ms.No.122, Fin.(HR.l-Plg. & Policy) Dept., dt.30-08-2019.
13.G.O.Ms.No.133, Fin. (HR.l-Plg. & Policy) Dept., dt.27.09.2019.
14.G.O.Ms.No.154, Fin.(HR.I-Plg. & Policy) Dept., dt.27.11.2019.
15.G.O.Ms.No.158, Fin. (HR.I-Pig. & Policy) Dept., dt.31.12.2019.
16.G.O.Ms.No.6, Fin.(HR.I-Pig. & Policy) Dept., dt.30.01.2020.
17.G.O.Ms.No.14, Fin.(HR.I-Pig. & Policy) Dept., dt.26.02.2020.
18.G.O.Ms.No.24, Fin.(HR.I-Pig. & Policy) Dept., dt.28.03.2020
19.G.O.Ms.No.38, Fin.(HR.I-Plg. & Policy) Dept., dt.28.04.2020.
20.G.O.Ms.No.136, GA (SU.I) Dept., dt.04.11.2019.
21.G.O.Ms.No.70, Fin.(HR.I-Plg. & Policy) Dept., dt.27.07.2020.
22.G.O.Rt.No.2741, Fin.(HR.I-Plg. & Policy) Dept., dt.11.11.2020
23.G.O.Rt.No.2898, Fin.(HR.I-Plg. & Policy) Dept., dt.03.12.2020.
24.G.O.Rt.No.1201, Fin.(HR.I-Plg. & Policy) Dept., dt.12.05.2021.
25.G.O.Ms.No.82, Fin.(HR.I-Plg. & Policy) Dept., dt.20.10.2021.

**ORDER:**

In continuation of the orders issued in the reference 21st read above, orders were issued vide reference 22nd & 25th read above, permitting certain Departments to renew the contractual services exclusively, that were subsisting on 31st August, 2020 from 1st September, 2020 to 31st March, 2022 or an earlier period, as deemed appropriate, based on the imperative need for such services by the Departments, subjected that the terms and conditions of the contract shall remain unchanged for the contractual services.

2. Accordingly, the Heads of Departments-Secretariat and the Departmental Heads and the District Collectors were authorized to extend the contractual services that were subsisting on 31st August, 2020 from 1st September, 2020 to 31st March, 2022 at the State and Districts respectively, provided competent authority has undertaken a review of the need for such services.
3. In the above context, after careful examination, the Government is hereby order for further continuation of the Contract persons working in the Departments/HoDs as shown in the Annexures to this order till 31.03.2023.
4. These orders are strictly limited to those contractual services that were extended from time to time as per the orders issued by Finance Department in the reference cited.
5. All the Secretaries of Secretariat Departments, HoDs and District Collectors are hereby informed that no services shall be contracted without the prior concurrence of the Finance Department and the approval of the Govemment.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**SHASHI BHUSHAN KUMAR**

PRINCIPAL SECRETARY TO GOVERNMENT(HR)

***

## సిపిఎస్‌పై ఉద్యోగ సంఘాలతో చర్చించడానికి కమిటీ ఏర్పాటు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

GAD - Cabinet - Constitution of a Committee to examine the Issue of Contributory Pension Scheme and to deliberate with Employees' Association - Orders - Issued

**GENERAL ADMINISTRATION (CABINET.I) DEPTT**

**G.O.Rt.No.716** **Dated 25.04.2022**

**Read the following :**

1. G.O.Rt.No.1747, G.A (Cabinet.!) Dept., dt.Ol.08.2019.
2. G.O.Rt.No.2675, G.A (Cabinet. I) Dept., dt.27 .11.2019.
3. G.O.Rt.No.2879, GA (Cabinet.I) Dept., dt.23.12.20113.

***

**ORDER :**

Government hereby constitute a Committee to examine the lssue of Contributory Pension Scheme and to deliberate and discuss with the Employee's Associations on the issue of Contributory Pensron Scheme with the following members:-

1. Sri Botcha Satyananarayana, Hon'ble Minister for Education - Member
2. Sri Buggana Rajendranath, Hon'ble Minister for Anance & Planning, Legislative Affairs, Commercial Taxes and Skill Development - Member
3. Sri Audimulapu Suresh, Hon'ble Minister for Municipal Administration & Urban Development - Member
4. Sri Sajjala Ramakrishna Reddy, Advisor to Government (Public Affairs) - Member
5. Chief Secretary to Government - Member

2. The Principal Finance Secretary shall be the Member Convener of the above Committee.
3. The Committee shall examine the issue of Contributory Pension Scheme and to deliberate and discuss with the Employees' Association on the Issue of Contributory Pension Scheme and furnish It's recommendations to the Government for taking a decision Jn the matter.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**Dr. SAMEER SHARMA**

CHIEF SECRETARY TO GOVERNMENT

***

## విలీన ఎయిడెడ్ పాఠశాలల సిబ్బంది జీతాల గురించి

**PROCEEDING OF THE COMMISSIONER OF SCHOOL EDUCATION, A.P, AMARAVATI.**

**PRESENT.Sri..S.Suresh Kumar, I.A.S.,**

**Proc.No. ESE02-18022/119/2020-PS 3-CSE**

**Dated : 12/04/2022**

**Sub:** School Education – Private Aided Schools in A.P – Policy for takeover of willing Private Aided Schools including private Minority Schools by the Government – Absorption of aided staff into Government /Local Body schools - Drawl of salaries – Orders issued subject to ratification by the Government – Regarding.

**Read :-**
1. G.O.Ms.No.01, Edn Dept Dt.01.01.1994.
2. G.O.Ms.No.50, SE, Dated 17-8-2021.
3. Memo No. ESE-02-18022/119/2020 Dt:31-08-2021 of the DSE, A.P., Ibrahimpatnam

4. G.O.Ms.No.65, SE Dept Dt.24.09.2021.
5. Memo No.ESE-02-18022/119/2020 Dt:-24-09-2021 of the DSE, A.P., Ibrahimpatnam.
6. Cir. Memo. No. 1072635/CE/A1/2020, Higher Education (CE) Department, dated 12.11.2021.
7. This office Memo No.ESE-02-18022/119/2020 Dt:- 12-11-2021 of the DSE, A.P., Ibrahimpatnam.
8. This office Memo No.ESE-02-18022/119/2020-PS 3-CSE Dt:-10-04-2022 of the DSE, A.P., Ibrahimpatnam

***

**ORDER:-**

The attention of the all District Educational Ofcers in the state is invited to the references read above. In the reference 2nd cited, the Government have issued instructions to call for willingness from the managements and aided staff to surrender the aided staff, but not the assets to Government for absorption of such aided staff into the needy Government /Local body school through a transparent web counseling. Accordingly, web based counseling was conducted during the period from 17.03.2022 to 26.03.2022 for absorption of aided staff into Government /Local body schools. Necessary posting orders have been issued to the aided staff who have opted the vacancies during web based counseling. Among the aided staff, certain staff were posted against the vacant posts and certain other staff were posted where there is no vacancy.

Therefore, all the District Educational Ofcers in the state are directed to issue necessary instructions to the DDOs concerned for drawl and payment of salaries to the following aided staf until further orders, subject to ratifcation by the Government:

i. Those who were posted against post, their salaries may be drawn in the same post.
ii. Those who were posted where there are no vacancies, their salaries may be drawn from the post where they have worked (Aided) before absorption into Government/Local Body Schools.

**S Suresh Kumar**

Commissioner

***

## లాక్‌డౌన్ సమయంలో నాడు-నేడు కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులకు 15 రోజుల ప్రత్యేక సెలవు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**SCHOOL EDUCATION DEPARTMENT**

**Memo.No.ESE02/448/2021-DESIGN-CSE Dt:13/04/2022**

**Sub :** School Education – Permission to sanction 15 days Special Leave in the shape of Earned Leave to the Headmasters of Upper Primary and High Schools who rendered their services in the Nadu – Nedu Programme during the Covid – 19 pandemic Lock Down period – accorded permission – Regarding.

**Ref** : 1. Memo.No.ESE01-SEDN0CSE/990/2020-SER-I, Dated: 31.03.2022 of the Government.

***

The attention of the all Regional Joint Directors of School Education and District Educational Ofcers in the State is invited to the reference cited and they are informed that the Government has accorded permission to sanction (15) days Special Leave in the shape of Special Leave to the Headmasters, who rendered their services in the Nadu – Nedu Programme during the Covid – 19, as a special case for the services rendered during the pandemic lock down period, subject to avail only keeping in view of the additional fnancial burden and not to be accounted in the regular Earned Leave, which is eligible for surrender. A copy of the Govt Memo is enclosed herewith.

Therefore all Regional Joint Directors of School Education and District Educational Ofcers are requested to identify the Headmasters of Primary / Upper Primary/ High Schools, who rendered their services in the Nadu-Nedu Programme (Phase I) during the COVID-19 Pandemic and issue instructions to make a separate special leave entry in the S.Rs of the individuals for 15 days special leave and subject to for avail only. The said special leave should not be accounted into E.L. Accounts of the individuals as per the Govt. Orders.


**S Suresh Kumar**

COMMISSIONER OF SCHOOL EDUCATION

***

# దాచూరి రామిరెడ్డి గారి వర్ధంతి సభలు



అనంతపురం




కడప



ఏలూరు



చిత్తూరు



గుంటూరు


ఆగిరిపల్లి ప్రాంతీయ కార్యాలయం ప్రారంభం - కృష్ణా


చీరాల ప్రాంతీయ కార్యాలయం (ప్రకాశం)



చేబ్రోలు ప్రాంతీయ కార్యాలయం (గుంటూరు)

## ఎన్.ఇ.పి.పై తల్లిదండ్రుల నిరసనలు - శ్రీకాకుళం






RNI : APMUL00457 VOL - 3 ISSUE - 05 KRISHNA/VIJAYAWADA PAGES - 28 Date of Pub: 08/05/2022 Date of Posting : 11,12/05/2022 Licence No.D/VJ/159/2021-23

# సిపిఎస్ రద్దుకై పోరుగర్జన బైక్ ర్యాలీలు




విజయనగరం



శ్రీకాకుళం




అనంతపురం




చిత్తూరు




కర్నూలు - మహిళలు



సిపిఎస్ రద్దు చేయాలని వేషాధారణ




నెల్లూరు




తూర్పుగోదావరి




ప్రకాశం



పశ్చిమగోదావరి



విశాఖపట్నం



కడప



కృష్ణా

TO

________________________

________________________

________________________